## చిరాగ్‌పల్లి ఠాణాను జిల్లా ఎస్‌పి తనిఖీ


ఠాణాను తనిఖీ చేస్తున్న జిల్లా ఎస్‌పి రమణకుమార్

**సదాశివపేట, జూలై 9, ప్రభాతవార్త:** చిరాగ్‌పల్లి పోలీసు ఠాణాను జిల్లా ఎస్‌పి యం రమణకుమార్ ఆదివారం ఆకిస్మకంగా తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్‌ను తనఖీ చేసిన సందర్భంగా ఠాణాలోని రికార్డులను, కేసు ఫైల్స్‌లను పరిశీలించి ఎస్ఐ కాశీనాథ్‌కు పలు సూచనలు చేశారు. క్వాలిటీ ఆర్ ఇన్వెస్టిగేషన్ పెంచుకోవాలని ఎస్ఐకి సూచించారు. పోలీసు ఠాణా పరిసరాలను, పచ్చదనాన్ని ఎస్‌పి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్య క్రమంలో డిఎస్‌పి వి రఘు సిఐ తోట భూపతి తదితరులు ఉన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## గొల్లపల్లిలో శ్రీమల్లికార్జునస్వామికి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, జూలై 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోని శ్రీకేతకీ భ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్ గౌడ్ దంపతుల ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కేతకీ సహిత భ్రమరాంభిక మల్లికార్జున స్వామికి దుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, నమకం, చమకం, బిల్వ పత్రాలతో ప్రత్యేక పూజలు చేయడంతో తో పాటు ఆలయ నిర్మాణదాత, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతుల అధ్వర్యంలో నైవేధ్యం సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణదాత, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ ఈఆలయం నిర్మించినప్పటి నుండి ఇప్పటి వరకు నిత్య పూజలు, ఆదివారాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు ఎల్లప్పుడు ప్రజలనందరిని చల్లంగా చూడాలని ఆ మల్లికార్జున స్వామిని వారు వేడుకున్నారు. పూజలఅనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో ఆలయ నిర్మాణ దాత, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సమక్షంలో నేడు కారెక్కనున్న ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో ఈ నెల 10వ తారీఖున సామాజిక ఉద్యోమకారుడు ఢిల్లీ వసంత్ బిఆర్ఎస్ తీర్థం (కారెక్కడం) తీసుకోనున్నారు. ఉదయం 11 గంటలకు పట్టణ శివారులోని పస్తాపూర్ చౌరస్తాలోని ఎన్ కన్వెన్షన్‌లో ఢిల్లీ వసంత్‌కు బిఆర్ఎస్ ఖండువా కప్పి మంత్రి హరీష్‌రావు పార్టీకి స్వాగతం పలుకనున్నారు. బిఆర్ఎస్‌లో చేరుతున్న సందర్భంగా తనను ఆశీర్వదించేందుకు కవి, గాయకులు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, మహారాష్ట్ర ఎంఐటి స్కూల్ ఆధినేత రాహుల్ విశ్వనాథ్ కరాడ్, మహారాష్ట్ర రైతు, బిఆర్ఎస్ నేత మాజీ ఎమ్మెల్యే శంకర్‌లు హాజరవుతున్నట్లు ఢిల్లీ వసంత్ పేర్కొన్నారు.

## ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌కు సిఎం శుభాకాంక్షలు


ఫైనాన్స్ కమిషన్‌చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం కెసిఆర్

**రామచంద్రాపుం, జూలై 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ ఎమ్మెల్సీ వి.భూపాల్‌రెడ్డి ఆది వారం మర్యాద పూర్వకంగా ప్రగతి భవన్‌లో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. తనను కలిసేం దుకు వచ్చిన చైర్మన్ భూపాల్‌రెడ్డిని సిఎం కేసిఆర్ శాలువా, పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు, భారతీనగర్ కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి ఉన్నారు.

## సల్లంగ సూడు పోసమ్మ, మైసమ్మ తల్లీ


కొమురవెల్లిలో ఘనంగా పోచమ్మ,.మైసమ్మ బోనాల దృశ్యం

**కొమురవెల్లి, జూలై 9, ప్రభాతవార్త :** నెత్తిన బోనంతో శిగాలు తూలుతూ పోచమ్మ తల్లీ, మైసమ్మతల్లీ అంటూ శిగాలు తూలుతూ కొమురవెల్లిలో ఘనంగా బోనాల ఉత్సవాన్ని నిర్వహించుకున్నారు. ఏటా ఆషాఢ మాసంలో ఈ పోచమ్మ, మైసమ్మ బోనాలను నిర్వహిస్తూ ఈ ప్రా ంతంలో పాడిపంటలు సమృద్ధిగా పండుతూ ప్రజలు సుఖ మయంగా జీవనం సాగించాలని ప్రణమిల్లుతూ మొక్కులు చెల్లించుం టారని బుడగజంగాల అధ్యక్షులు తూర్పాటి అయిలయ్య, తూర్పాటి మల్లేశం, కడమంచి యాదయ్య, కడమంచి చంద్రయ్య, కడమంచి సాయినాథ్‌లు వివరించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమ బుడిగజంగాల కాలనీలో సరైన ఆలయం లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ఈ విషయంలో పెద్దలు సల్లంగా చూసి తమకు ఆలయం నిర్మించి పండుగలు సరిగా చేసుకునేలా చూడాలని వారు వేడుకుంటున్నారు.

## ఊరడమ్మ బోనాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ ప్రముఖులు


బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్మన్‌ల దృశ్యం

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** పట్టణంలోని గడి వీధిలో కొలు వున్న ఉరడమ్మ ఆలయంలో ఆదివారం నిర్వహించిన బోనాల ఉత్స వాలు ఆనందోత్స వాలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, డిసిసిబి చైర్మన్ మల్కాపురం శివ కుమార్, టిఎస్ఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్ పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించగా ఎమ్మెల్యే అమ్మవారికి బోనం సమర్పించారు. ఆదివారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పుట్టిన రోజు కావడంతో శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించి బర్త్‌డే కేక్‌ను కట్ చేయించి నోటిని తీపి చేశారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మాజీ మున్సిపల్‌చైర్మన్ మంకాల్ సుభాష్, బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నారాయణ యాదవ్, నాయకులు వైజనాథ్, వెంకటేశం, నర్సింహాగౌడ్, ప్రభు పాటిల్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, ఆలయ కమిటి బాధ్యులు పాల్గొన్నారు.

## బోన మెత్తిన ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**మెదక్ అర్బన్, జూలై 9 ప్రభాతవార్త:** పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆషాఢమాసం ఆదివారం గ్రామ దేవత నల్ల పోచమ్మకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పాల్గొని బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారి దయ తో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.


బోనం ఎత్తుకున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

# ఫలాంబరి దేవిగా దర్శనమిచ్చిన వనదుర్గా భవాని

**పాపన్నపేట, జులై 9, ప్రభాతవార్త:** వనదుర్గా భవాని మాత ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఆషాడ మాసం మూడవ ఆదివారం కావడంతో అమ్మవారిని తీరు తీరు పండ్ల తో అందంగా అలంకరించి అర్చకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరా పాయల్లో పుణ్యస్నానాలు ఆచరించి బోనాలు సమర్పించి ఒడిబియ్యం, కుంకు మార్చన పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పార్థివ శర్మ, శంకర శర్మ, రాజశేఖర్ శర్మ, రాము శర్మ, మురళిధర్‌లు వేద మంత్రాలు వల్లిస్తుండగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ పరిసర ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు విందు భోజనం ఏర్పాటు చేసుకుని సంతోషంగా భోజనాలు ఆరగించి సంబరాలు చేసుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు భోజనాలు వండుకునేందుకు, అమ్మవారిని దర్శించుకునేందుకు ఇబ్బందులు కల్గకుండా ఆలయ ఇఓ సారా శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మధు సూదన్‌రెడ్డి, రవి వీర్ కుమార్, సూర్య శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, వరుణాచారి, రాజు, యాదగిరి, శ్రీకాంత్ తగు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాల్లో ఎఎస్ఐలు గాలయ్య, సంగయ్యలు తమ సిబ్బందితో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.



ఫలాంబరి దేవిగా పూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత, అమ్మవారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

## శ్రీరేణుకా ఎల్లమ్మ దేవతకు తొలి బోనం


రేణుకాఎల్లమ్మ తల్లికి తొలి బోనం ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం

**నర్సాపూర్, జూలై 9, ప్రభాతవార్త:** ఆషాఢమాసం పురస్కరించుకొని నర్సా పూర్‌లో నర్సాపూర్ కుమ్మరి సంఘం మరియు ఆలయ ధర్మకర్త కుమ్మరి సురేందర్ అధ్వర్యంలో రాయరావు చెరువు కట్ట పై వెలిసిన శ్రీ ణుకా ఎల్లమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసి తొలి బోనం సమర్పించారు. ఈ సందర్భంగా నర్సాపూర్ కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో సభ్యులు బారీ సంఖ్యలో పాల్గొని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవతకు తొలిభోనం ను ఊరేగింపుగా తీసుకెళ్ళి రాయరావు చెరువు కట్ట పై వెలిసిన శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవతకు సమర్పించడం జరిగింది. ఈ తొలిభోనం ఉత్సవ కార్యక్రమంలో కుమ్మరి కృష్ణ, కుమ్మరి రమేశ్, కౌన్సిలర్ లక్ష్మీనాగేశ్, కుమ్మరి జ్ఞానేశ్వర్, ఉమ్మరి అశోక్ పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్, ఇంటర్‌లో ప్రవేశాలు ప్రారంభం

**కొండాపాక, జూలై 9, ప్రభాతవార్త :** తెలంగాణ స్టేట్ ఓపెన్ స్కూల్ దూర విద్యా విధానంలో అడ్మిషన్‌లు ప్రారంభమైనట్లు ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ లక్ష్మి, సహాయ కో ఆర్డినేటర్ చంద్రభాను తెలిపారు. దుద్దెడ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ దూర విద్యా విధానంలో 2023-24 సంవత్సరం కొరకు 10వ తరగతి, ఇంటర్మీడియట్ అడ్మిషన్‌ల కొరకు ఆగస్టు 10వ తేది వరకు ఏలాంటి అపరాధ రుసుం లేకుండా అడ్మిషన్‌లకు అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన నిరుద్యోగులు, గృహిణులు, ఉద్యోగంలో ప్రమోషన్‌లు పొందేవారు, బడి మధ్యలో చదువు మానేసిన వారికి ఇది సువర్ణావకాశం అన్నారు. అదే విధంగా ఓపెన్ ఇంటర్మీడియట్ చదివే వారికి కూడా అవకాశం ఉందన్నారు. అర్హత కలిగిన వారందరు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు 99482 50886 నెంబరులో సంప్రదించాలని సూచించారు

## ఘనంగా ఎబివిపి ఆవిర్భావ దినోత్సవం

**నర్సాపూర్, జూలై 9, ప్రభాతవార్త:** ఆదివారం ఏబివిపి మెదక్ విబాగ్ ప్రముఖ్ శ్రీనివాస్‌గౌడ్, నగర కార్యదర్శి అక్షయ్‌గౌడ్ ఆధ్వర్యంలో నర్సాపూర్ పట్టణంలోని ప్రభుత్వ కళాశాల ముందు ఏబివిపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏబివిపి జెండాను ఆవిష్కరించారు. అంతకుముందు పురవీధుల్లో నాయకులు, కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వ హించారు. ర్యాలీ నర్సాపూర్ పట్టణవీధుల గుండా బస్టాండ్ రోడ్డు మీదుగా అంబెద్కర్ చౌరస్తా వరకు సాగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు, ఇతర సమస్యలపై ఏబివిపి పోరాడుతుందని తెలిపారు కార్యక్రమంలో రాహుల్, కార్తీక్, సాయి, రంజిత్, అర్జున్, మనోజ్ పాల్గొన్నారు.


ఏబివిపి జెండాను ఆవిష్కరించిన ఏబివిపి నాయకులు తదితరులు

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కడారి నాగరాజు


సమ్మెలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్మికులు, కడారి నాగరాజు తదితరులు

**నర్సాపూర్, జూలై 9, ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు డిమాండ్ చేశారు. ఆదివారం నర్సాపూర్‌లో గ్రామ పంచాయతీ కార్మి కుల నిరవధిక సమ్మె 4వ రోజుకు చేరింది. ఈ కడారి నాగరాజు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రభుత్వ లక్ష్యాలను ముందుకు సాగటంలో కార్మికులే కీలకమన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కార్మికులు కష్టపడి పనిచేస్తున్నా కనీస వేతనాలు సకాలంలో ఇవ్వడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జివో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600, పంపు ఆపరేటర్లకు, డ్రైవర్‌లకు, ఎలక్ట్రిషియన్‌లకు 19 వేల 500 వేతనాలు నిర్ణయించి అమలుచేయాలన్నారు. ఏ కార్మికుడైన ప్రమాదం జరిగి మరణిస్తే ఆ కుటంబానికి 10 లక్షలు చెల్లించా లన్నారు. జివో నెంబర్ 51 ని సవరించాలని మల్టి పర్పస్ విదానాన్ని రద్దు చేయాలనిఅదేవిదంగా ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద భీమా, గ్రాడ్యుటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఆదివారం, పండగ, జాతీయ, అంతర్జాతీయ సెలవులు అమలు చేయాలన్నతదితర సమస్యలను వెంటనే పరిష్కరించాని డిమాండ్ చేశారు. లేని పక్షంలోసిఐటియు అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలోసిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు తో పాటు పంచాయతీ కార్మికులు మహేశ్, చంద్రయ్య, కృష్ణ, మహిపాల్, సంజీవ, వెంకటయ్య, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు

**కొల్చారం, జూలై 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లకు నేటి (సోమవారం) నుంచి మీ సేవలో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఖాజా అలీ, ర్యావ శ్రీధర్‌రెడ్డిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలకు రెగ్యులర్‌గా వెళ్లలేని వారికి ఇది మంచి సువర్ణావకాశమని, ఓపెన్ స్కూల్‌లో విద్యను అభ్యసించిన అభ్యాసకులు అనేక రంగాలలో స్థిరపడ్డారని తెలిపారు. ఓపెన్ టెన్త్‌లో దరఖాస్తు చేసుకునే వారు సంబంధిత 9వ తరగతి, 8వ తరగతి టీసీ, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రంతో పాటు 4 ఫోటోలు, ఇంటర్‌లో దరఖాస్తు చేసుకునే వారు టెన్త్ మెమో, టీసీ, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, 4 ఫోటోలు తప్పనిసరి అన్నారు. పూర్తి వివరాలకు 4402552670 నెంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న డిసిసిబి వైస్ చైర్మన్

**కంది, జూలై 9, ప్రభాతవార్త:** మండలంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఆవరణలోని శ్రీ పోచమ్మ, ఎల్లమ్మ తల్లి ఆలయాల్లో ఆదివారం భోనాల జాతర ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. భోనాల జాతరకు డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, వైస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, ఈఎస్ఃఐ బోర్డు సభ్యులు రమణారెడ్డి, ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఓడిఎఫ్ ఎంప్లాయిస్ జెసిఎం లక్ష్మీనారాయణ చారి, వెంకస్వామి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.


బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం తదితరులు

# అమ్మవారి దయతో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలి

### ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అషాడ మాసం పురస్కరించుకొని పట్టణంలోని వివిధ ప్రాంతాలలో నెలకొన్న గ్రామదేవతల బోనాల పండుగ ఉత్సవాలను అదివారం ఘనంగా నిర్వహిం చారు. సుభాష్‌నగర్‌లోని శ్రీపోచమ్మ ఆలయానికి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి మైలలు తీయుట, బియ్యం సుంకు పట్టుట, బోనాలు తీసి గావు పట్టే కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**త్వరలో టిహెచ్‌అర్ నగర్‌కు బస్తీ దవాఖాన...**

పట్టణంలోని టిహెచ్‌అర్ నగర్‌లోని ప్రాంత వాసుల కోసం నెల రోజులలో బస్తీ దవాఖన ప్రారంభిస్తామని మంత్రి హరీష్‌రావు తెలిపారు. కాలనీకి రేషన్‌షాపు కావాలని ప్రాంత వాసుల కోరిక మేరకు వెంటనే ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అషాడ మాసం పురస్కరించుకొని పట్టణ టిహెచ్‌అర్ నగర్‌లో శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయ 5వ వార్షికోత్సవ వేడు కలు, బోనాల జాతర పండుగ ఘనంగా నిర్వహిం చారు. ఈ మేరకు మంత్రి హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిహెచ్‌అర్ నగర్ శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పెరుగుతున్న అవస రాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో రోడ్లు, మురికి కాల్వలకు దశల వారిగా నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉండాలని అకాం క్షించారు. ఆయన వెంట పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు



యాదవవేదిక సన్నాహక సమావేశం దృశ్యం

## యుద్ధభేరి మోగిద్దాం..వాటా కోసం సమరానికి సిద్ధం

### -యాదవ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్

**ప్రభాతవార్త బ్యూరో.. సిద్దిపేట**

తెలంగాణ సాధన కోసం కదం తొక్కిన యాదవజనం నేడు రాజకీయ వాటాకోసం యుద్ధభేరిని మోగిస్తూ సమరానికి సిద్ధం కావాలని యాదవ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్ సమరశంఖం పూరిం చారు. ఆదివారం సిద్దిపేటలోని శ్రీకృష్ణయాదవ ఫంక్షన్ హాల్‌లో ఆగస్టు 13న తలపెట్టిన యాదవ యుద్ధభేరి సన్నాహక సమావేశానికి విద్యా వంతులు వేదిక నాయకులు పోచవేని శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్య మంలో సాధించేదాక విశ్రమించని మనం ఇక వాటాకోసం న్యాయంగా సమరం సాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. ఇందులో సిద్దిపేటకు చెందిన వారు ఉద్యమానికి కేంద్రిందులవులాంటి వారన్నారు. ఈ యుద్ధభేరి పార్టీకతతీంగా అడుగులేస్తూ అన్ని పార్టీల నేతలను కలుపుకుని సాగుతున్నామని చెప్పారు. ఇందుకోసం యువత, మేధావులు, ఉద్యోగులు చేయూతనివ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిద్దిపేట ప్రధాన కార్యదర్శి పాతాకుల వెంకటేష్‌యాదవ్, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్యయాదవ్, వర్గల్ జడ్పీటిసి సభ్యులు బాలమల్లు యాదవ్, యువత అధ్యక్షులు బొల్లం రాముయాదవ్, ఉపాధ్యాయులు మ్యాకల చంద్రశేఖర్‌యాదవ్, ఉండ్రాళ్ళ రాజేశంయాదవ్, గొల్ల రాజుయాదవ్, పర్శరాములుయాదవ్, పయ్యావుల ఎల్లంయాదవ్, మర్కుక్ రాజబోయిన కొమురయ్యయాదవ్, ఉడత రవియాదవ్, మిరు దొడ్డి అర్జున్‌యాదవ్, తొగుట అశోక్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో విస్తృతంగా వాహనాల తనిఖీ..


వాహనాలు తనిఖీ చేస్తున్న సిఐ కిరణ్, పోలీసులు

**హుస్నాబాద్, జూలై 9, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రధాన రహదారి పై సిఐ ఎర్రల కిరణ్ నేతృత్వంలో పోలీసులు జల్లెడ పట్టారు. విస్తృతంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో, మల్లెచెట్టు చౌరస్తాలో, ప్రధాన కూడళ్ళలోనూ తనిఖీలు చేస్తూ సరైన ధృవపత్రాలు లేని వాహనాలకు జరిమానాలు విధించారు. ముగ్గురు ముగ్గురు వాహనంపై కూర్చుని ప్రయాణించడం హెల్మెట్ ధరించకపోవడం. డ్రైవింగ్ లైసెన్స్ పొందకుండానే చేస్తుండటం చట్టరీత్యా నేరమని కఠినచర్యలు ఉంటాయని సిఐ కిరణ్ హెచ్చరించారు. బకాయిలో ఉన్న చలాన్లు సకాలంలో చెల్లించాలని వాహనదారులకు సూచించారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెద మండలాలకు చెందిన వాహనదారులు రోడ్డురవాణా, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. మైనర్లు వాహనాలు నడపడం నేరమని చెబుతూ సరైన ధృవపత్రాలులేని వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమం లో సిప కిరణ్ వెంట ఎస్ఐ తోట మహేష్, పోలీసులు పాల్గొన్నాయి.

## అప్పాజిపల్లిలో ఘనంగా బోనాల ఊరేగింపు


బోనాలూ ఊరేగింపు దృశ్యం

**కొల్చారం, జూలై 9 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అప్పాజిపల్లి గ్రామంలో ఆదివారం మత్తడి పోచమ్మకు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. మహిళలు ప్రతి ఇంటి నుండి బోనాలను నెత్తిన పెట్టుకొని పురవీధుల గుండా డప్పుచప్పుళ్ల, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు, యువకుల కేరింతల ఊరేగింపు నిర్వహించారు. మత్తడి పోచమ్మ ఆలయం చుట్టూ బోనాలతో ప్రదిక్షణలు చేసి అమ్మవారికి నైవేధ్యాలు సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మహి ళలు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచి చలం ఝాన్సీలక్ష్మి యాదగిరి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ధనరాజ్, మాజీ అధ్యక్షులు గోపాల్, నర్సింలు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## కాళేశ్వరం జలాలతో చెరువులు నింపండి

**కొండపాక, జూలై 9, ప్రభాతవార్త :** దుద్దెడ గ్రామం చెల్లని చెరువు, నల్ల చెరువులు కాళేశ్వరం జలాలతో నింపేలా చర్యలుతీసుకొవాలని ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును సర్పంచ్ అరెపల్లి మహదేవ్ ఆధ్వర్యంలో ఆదివారం పాలకవర్గం సభ్యులు కలిసి వినతిపత్రం అందిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లోని చెరువు లను కాళేశ్వరం జలాలతో నింపుతున్నారు. గ్రామ శివారులోని చెరువు లను సైతం కాలువల ద్వారా నింపి భూగర్భ జలాలు పెరిగేల చర్యలు తీసుకువాలని కోరినట్లు తెలిపారు. చెరువులు నింపి మా రైతులకు మేలు జరిగేలా చర్యలు తీసుకొవాలని కోరామన్నారు. గొలుసు కట్టు కాల్వలతోని సాగు నీరు అందించి వ్యవసాయనికి సహకరించాలని కోరారు. ఈ సంద ర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు. కార్య క్రమంలో మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, రైతుబంధు సభ్యులు దోమల ఎల్లం, పిల్లి నాగరాజు, గోనె శ్రీనివాస్, జీకూరు యాదగిరి, వార్డుసభ్యులు జగపతి యాదగిరి, పొతుగంటి నాగరాజు, తూర్పు నరేష్, జక్కుల మల్లేశం, పబ్బోజు రాజయ్య, ఎండి నయిమొద్దిన్ పాల్గొన్నారు.


మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

## బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

**బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ డిమాండ్**

సైఫాబాద్, జులై 9 ప్రభాతవార్త: రాష్ట్రంలో బిసి, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, అమలు చేయాలని తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటి డిమాండ్ చేసింది. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విద్యార్థి సంఘాలతో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని కమిటి హెచ్చరించింది. బిసి, ఎస్సీ, ఎస్టీ హాస్టల్ విద్యార్థులకు పెంచిన మెస్ చార్జీలను తక్షణమే అమలు చేయాలని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం నాడిక్కడ మీడియాతో ఆయన మాట్లాడుతూ పెంచిన 2 వేల రూపాయల మెనును అమలు చేయాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజుల రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లు 5 వేల కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని కోరారు. బిసి విద్యారులకు స్కాలర్‌షిప్‌లు 5500 నుంచి 20 వేలకు పెంచాలని, బిసి హాస్టల్స్‌కు గురుకులాలకు సొంత భవనాలు 119 నిర్మించాలని, అన్ని స్కూల్స్, కళాశాలలు, యూనివర్సిటిలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, మౌలిక సదుపాయాలను కల్పిలంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## కంటోన్మెంట్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



7వ వార్డు చిన్నకమేళాలో 16వ బస్తీ నిద్రలో పాల్గొన్న మన్నె క్రిషాంక్

**మన్నె క్రిషాంక్**

కంటోన్మెంట్, జూలై 9 ప్రభాతవార్త: కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తామని తెలంగాణ రాష్ట్ర మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మన్నెక్రిషాంక్ తెలిపారు. శనివారం రాత్రి 7వ వార్డులోని చిన్న కమేళాలో నిర్వహించిన 16వ బస్తీ నిద్ర కార్యక్రమం విజయవంతంగా సాగింది. 350 మంది స్థానికులు పాల్గొని వారు ఎదుర్కొంటున్న సమస్యలను వారి దృష్టికి తెచ్చారు. రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు వంటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ బోర్డు సభ్యుడు ప్యారసాని శ్యామ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు జాన్, వేణు, సరిత, విజయ్ కుమార్, సాయి, రఘు, రాజు తదితరులు పాల్గొన్నారు.

**బోనాల వేడుకల్లో పాల్గొన్న మన్నె క్రిషాంక్..** ఉజ్జయిని మహాకాలి జాతర మహోత్సవాలను పురస్కరించుకొని ఆదివారం రెజిమెంటల్ బజార్, కంటోన్మెంట్ 5వ వార్డు మహాత్మగాంధీ నగర్, బాపూజీ నగర్, సిఖ్ విలేజ్, శివాజీ నగర్ పరిసర ప్రాంతాల్లోని అమ్మవారి దేవాలయాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో మన్నె క్రిషాంక్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మైనార్టీలు విద్యా పరంగా మరింత అభివృద్ధి చెందాలి

**ఎంపి అసదుద్దీన్ ఓవైసీ**



కార్యక్రమంలో పాల్గొన్న ఎంపి అసదుద్దీన్ ఓవైసీ,కాట్ అకాడమీ డైరెక్టర్ మహ్మద్ అన్వర్ తదితరులు

చార్మినార్, జూలై 9 ప్రభాతవార్త : మైనార్టీలు విద్యా పరంగా మరింత అభివృద్ధి చెందవలసిన అవసరం ఎంతైనా ఉందని ఎంఐఎం అధినేత, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. పాతబస్తీ కిషన్‌బాగ్‌కు చెందిన కాట్ అకాడమీ డైరెక్టర్ మహ్మద్ అన్వర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా విచ్చేశారు. కాట్ అకాడమీ తరుపున ఎంపికైన హాంగ్ కాంగ్‌లోని అంతరిక్ష కేంద్రం, సైన్సు మ్యూజియంను సందర్శించటానికి వెళుతున్న విద్యార్థులను ఆయన అభినందించారు. ఎంపి జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాట్ అకాడమీ డైరెక్టర్ మహ్మద్ అన్వర్ మాట్లాడుతూ పేద విద్యార్థులను విద్యా పరంగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో పోటీ పరీక్షలలో ఎంపికైన ఇరవై ఒక్క మంది ఎమెర్జింగ్ శాస్త్ర వేత్తలను అంతరిక్ష కేంద్రానికి తీసుకెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెట్లు మహ్మద్ మస్తాన్, వికారుద్దీన్, ఖలీల్ ఉర్ రెహ్మాన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు ముస్లిం డిక్లరేషన్ ప్రకటించాలి

**తెలంగాణ ముస్లిం సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ**



'ముస్లిం డిక్లరేషన్'ను ఆవిష్కరిస్తున్న హారగోపాల్, జమీరుద్దీన్

హైదరాబాద్, జూలై 9, ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని పార్టీలు ముస్లిం డిక్లరేషన్ ప్రకటించాలని తెలంగాణ ముస్లిం సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్ చేసింది. ఈమేరకు ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జేఏసీ కన్వీనర్ సలీమ్ పాషా, కోకన్వీనర్ స్కై బాబాల ఆధ్వర్యంలోని కమిటీ రూపొందించిన "ముస్లిం డిక్లరేషన్ "పుస్తకాన్ని ప్రొఫెసర్ హారగోపాల్, సీనియర్ పాత్రికేయులు జహీరుద్దీన్ అలీఖాన్‌లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ 25 2023న హైదరాబాద్‌లోని మదీన ఎడ్యుకేషనల్ సెంటర్‌లో జరిగిన ముస్లిం మేధావుల మేథో మథనం తరువాత ఈడిక్లరేషన్ రూపొందించామన్నారు. తెలంగాణలో ముస్లిం కమ్యూనిటీ ఓట్లు దాదాపు 13శాతం కంటే ఎక్కువ కలిగి ఉందని రాష్ట్రంలోని 40 నియోజకవర్గాల్లో గెలుపోటములు ప్రభావితం చేసే నిర్ణాయాత్మక శక్తిగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వాలు వీరిని ఓటుబ్యాంకుగానే చూస్తూ అన్యాయం చేస్తూ వస్తున్నాయన్నారు. జస్టిస్ సచార్ కమిటీ, రంఘనాథ్ మిశ్రా కమిషన్, రాష్ట్రంలో సుధీర్ కమిషన్ తెలంగాణ తొలి బిసి కమిషన్ ముస్లింల వెనబాటు తనాన్ని స్పష్టంగా తేల్చి చెప్పాయన్నారు. ఈసమావేశంలో జేఏసీ ప్రతినిధులు కోఆర్డినేటర్ మహ్మద్ యూనస్, కోర్ కమిటీ మెంబర్లు ప్రొఫెసర్ ఎండీ అన్సారీ, షేక్ పారుఖ్ హుస్సేన్, వలీ ఉస్సేన్, హనీఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్‌లో ఘనంగా బోనాల ఉత్సవాలు



మహాకాళి దేవాలయంలో పూజలు చేస్తున్న మంత్రి ఇంద్రకరన్ రెడ్డి, బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి తదితరులు

అడ్డగుట్ట, జూలై 9 ప్రభాతవార్త: అషాడమాస బోనాల ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం బోయిన్‌పల్లి మార్కెట్ యార్డులో నిర్వహించిన బోనాల మహోత్సవ వేడుకలకు మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ హారిక ఆనంద్ బాబు, డైరెక్టర్లు బత్తుల నారాయణ, సుషాంత్ రెడ్డి, నయీం, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు ముప్పిడి మధుకర్, పోచయ్య, టింకూ గౌడ్, అజయ్, సురేశ్, ఎసోమయ్య, ఏఐటియుసి నేత నరిసింహ్మ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి ఇంద్రకరన్ రెడ్డితో పూజలు చేస్తున్న బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి**

సికింద్రాబాద్ ఉజ్జయిని మహాకాలి జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం జరిగిన బోనాల జాతర వేడుకల్లో రాష్ట్ర దేవదాయ, ధర్మదాయ శాఖ మంత్రి ఇంద్రకరన్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రి రాజశేఖర్ రెడ్డి, బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి, మాజీ బోర్డు సభ్యుడు పాండు యాదవ్‌లతో కలిసి పూజలు నిర్వహించారు. అదే విధంగా రెజిమెంటల్ బజార్ 5వ వార్డు మహాత్మగాంధీ నగర్, బాపూజీ నగర్, పరిసర ప్రాంతాల్లో నిర్వహించిన బోనాల వేడుకల్లో మర్రి రాజశేఖర్ రెడ్డి, అంబర్ పేట్ ఎమ్మెల్యే కాలేర్ వెంకటేశ్‌లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రజలు నేస్తం కాంగ్రెస్: డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్



అల్వాల్, జూలై 9 ప్రభాతవార్త: కాంగ్రెస్ హస్తం ప్రజలు నేస్తం పేరిట డిసిసి అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ మల్కాజిగిరి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తున్నారు. పాదయాత్రలో బాగంగా వెంకటాపురం డివిజన్ పరిధిలోని వెస్ట్ వెంకటాపురం, దినకర్ నగర్, జోషి నగర్‌లలో పర్యటించిన ఆయనకు మురికి కాలువలు, రోడ్లు, మంచినీరు తదితర సమస్యలను ప్రజలు నందికంటికి వివరించారు. అన్ని వర్గాలు శ్రేయస్సు కోసం పని చేసేది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఆయన తెలిపారు. ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పేద బలహీన వర్గాలు టిఆర్ఎస్ పాలనతో విసుగు చెంది ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అధిక శాతం మంది ప్రజలు కోరుకుంటున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేతలు చంద్రశేఖర్, సిఎల్ యాదగిరి, అశోక్‌రెడ్డి, కృష్ణగౌడ్, సంజీవ్ కుమార్, శ్రీనివాస్, శివకుమార్, వీనస్ మేరి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ తెలంగాణ పర్యటనతో ఓరింగింది ఏమిలేదు

సైఫాబాద్, జులై 9 ప్రభాతవార్త: ప్రధాని నరేంద్రమోదీ వరంగల్ పర్యటన వల్ల తెలంగాణ ప్రజలకు పెద్దగా ఓరి గింది ఏమిలేదని లోక్‌దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకటరాజేశ్వర్‌రావు ఆరోపించారు. గత 9 సంవత్సరాల నుంచి విభజన చట్టం హామీలను అమలు చేయలేదని, వాటి గురించి కనీసం మాట మాత్రం కూడా మాట్లాడకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతిలో ఉందని ఆరోపణలు చేశారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతున్నదని, విభజన హామీలను కూడా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. విభజన హామీలను అమలు చేయకుండా ప్రధాని ఎన్ని వ్యాఖ్యలు చేసినా వృదాయేనని ఆరోపించారు.

## సమస్యలపై ఎమ్మెల్యే పాదయాత్ర



గోల్నాక డివిజన్‌లో ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

హైదరాబాద్, జులై 9 ప్రభాతవార్త: అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ఆదివారం గోల్నాక డివిజన్‌లోని వివిధ బస్తీలలో విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు. లాల్‌బాగ్, దోబీఘాట్, నవాబ్‌సాబ్ వాడలో పాదయాత్ర చేపట్టి ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్య లను అడిగి తెలుసు కున్నారు. బస్తీల ప్రజలు డ్రైనేజీ, మంచి నీటి పైప్‌లైన్‌లు, దోబీఘాట్‌లు, సిసి రోడ్లు, వీధి దీపాలు, విద్యుత్ స్తాంబాలు ఏర్పాటు, పారిశుధ్య పనుల గురించి ఎమ్మెల్యేకు వివరించారు. పై సమస్యలన్నింటిని పరిష్క రించాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాధులు రాకుండా ముందుగా చర్యలు తీసుకోవాలి

**కార్పొరేటర్ మహాలక్ష్మీరామన్‌గౌడ్ పిలుపు**

హైదరాబాద్, జులై 9 ప్రభాతవార్త: హిమాయత్‌నగర్ డివిజన్‌లో డెంగ్యూ, మలేరియా తదితర విషజ్వరాలు రాకుండా ముందుగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ సూచించారు. ఆదివారం డివిజన్‌లోని ముత్యాల్‌బాగ్‌లో ఆమె ఎంటమాలజీ డిపార్ట్‌మెంట్ అధికారులు, సిబ్బందితో కలిసి పరిసరా ల పరిశుభ్రత-దోమల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలను రాకుండా నివారించుకోవచ్చునని, దీంతో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు రాకుండా జాగ్రత్తపడవచ్చునని సూచించారు. డెం గ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా ఎంటమాలజీ విభాగం అవగాహన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జి.రామన్‌గౌడ్, నగర నాయకులు వెంకటేష్, నర్సింగ్‌గౌడ్, సుజాత, జగదీష్, హితేష్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లపోచమ్మ దేవాలయంలో అమ్మవారి ఘట స్థాపన



బోనాల ఉత్సవాలలో పాల్గొన్న చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్,హుస్సేనీఆలం సిఐ నరేష్ కుమార్ తదితరులు

చార్మినార్, జూలై 9 ప్రభాతవార్త : పాతబస్తీ కసారట్టలోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయంలో వైభవంగా ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం మందిరంలో అమ్మవారి ఘటస్థాపన కార్యక్రమం జరిగింది. చార్మినార్ ఏసిపి రుద్ర భాస్కర్, హుస్సేనీఆలం సిఐ నరేష్ కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం కమిటి కె.జ్ఞానేశ్వర్ ఏసిపి రుద్ర భాస్కర్, సిఐ నరేష్ కుమార్‌లను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కమిటి ప్రతినిధులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా బోనాలు



మైలార్‌దేవ్‌పల్లి, జూలై 9 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గామాత, కట్టమైసమ్మ, నల్ల మైసమ్మ, లక్ష్మీగూడ, బృందావన్ కాలనీతో పాటు పలు ప్రాంతాలలోని అమ్మవారి దేవాలయాలలో అత్యంత వైభవంగా ఆషాడ మాస బోనాల జాతర ఉత్సవాలు జరిగాయి. జిహెచ్ఎంసి కౌన్సిల్ బిజెపి విప్, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పలు శ్రీ మహంకాళీ దేవాలయాలను సందర్శించి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మ వారి జాతర తొట్టెల ఊరేగింపు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, బలరామ కృష్ణ భక్త భజన మండలి ప్రతినిధులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ పరిధి హెచ్ఏఎల్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన స్వర్గీయ వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఆదివారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిధిగా పాల్గొని నివాళులు అర్పించారు. తోట చంద్రశేఖర్‌రావు, వంగవీటి రాధాకృష్ణ, కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు.

## డాక్టర్ ముదుగంటికి ఘన సత్కారం



జాతీయ కవి సమ్మేళనంలో డాక్టర్ మునుగంటిని సన్మానిస్తున్న దృశ్యం

ధర్నాచౌక్, జూలై 9, ప్రభాతవార్త: ప్రముఖ కవి డాక్టర్ ముదుగంటిని శ్రీశ్రీ కళా వేదికలో ఆదివారం ఘనంగా సత్కరించారు. శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ అధ్యక్షులు, గుర్రం జాషువా పురస్కార గ్రహీత డాక్టర్ కత్తి బండ ప్రతాప్ ఆధ్వర్యంలో తెలంగాణ సారస్వత పరిషత్ హాలులో నిర్వహించి 121వ జాతీయ కవి సమ్మేళనంలో డాక్టర్ ముదుగంటిని శాలువాతో, పూలమాలతో సత్కరించి, జ్ఞాపికను అందచేశారు. సాహితీ క్షేత్రంలో అనేక కవి సమ్మేళనాలు చేసిన గొప్ప డాక్టర్ ముదుగంటి అని పలువురు కొనియాడారు.

## అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయి

**బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్**



రెజిమెంటల్ బజార్ గండి మైసమ్మ దేవాలయంలో పూజలు చేస్తున్న శ్రీగణేష్ తదితరులు

అడ్డగుట్ట, జూలై 9 ప్రభాతవార్త: అమ్మవారిని వేడుకుంటే కోరుకున్న కోర్కెలు నెరవేరుతాయని బిఆర్ఎస్ నేత ఎన్.శ్రీగణేష్ తెలిపారు. ఉజ్జయిని మహాకాలి బోనాల జాతర మహోత్సవాలను పురస్క రించుకొని మోండా డివిజన్ రెజిమెంటల్ బజార్‌లోని శ్రీ గండి మైసమ్మ దేవాలయంలో నిర్వహించిన బోనాల మహోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఏ.బాబురావ్ ముదిరాజ్, అల్లాడి గౌరి శంకర్, నందికంటి రవి, నీలాంకర్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు నర్సింహ్మా ముదిరాజ్, సృజన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన అతిథులకు శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## పాలిక బజార్‌లో అగ్ని ప్రమాదం

**పరిస్థితిని పర్యవేక్షించిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్**

కంటోన్మెంట్, జూలై 9 ప్రభాతవార్త: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని పాలిక బజార్‌లోని రెండు బట్టల షాపులు షాట్‌సర్క్యూట్‌తో దగ్ధమైన సంఘటన మార్కెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు, ప్రత్యేక్ష సాక్షులు తెలిపిన వివరాల ప్రకారం 31 బస్టాప్ నుంచి పాత గాంధీ ఆసుపత్రికి వెళ్లే ప్రధాన రోడ్డు మార్గంలో ఉన్న అమోల్ ఎసెలక్షన్, అన్‌మోన్ కిట్స్ రెండు బట్టల షాపులు ఆదివారం తెల్లవారు జామున షాట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదానికి గురైంది. దీంతో దట్టమైన పొగలు, మంటలు ఎగసిపడడంతో మార్కెట్ పోలీసులు, సికింద్రాబాద్ అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని ఎగసి పడుతున్న మంటలను అదుపు చేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక లు ఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని పర్యవేక్షించారు. అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగడం లేదు. ఈ అగ్నిప్రమాదంలో ఫైర్ ఆఫీసర్ డి.మోహన్ రావ్, మార్కెట్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావ్‌లు పాల్గొని మంటలను అదుపు చేశారు.

### వెయ్యి కోట్లతో మహాకాళీ ఆలయ పరిసరాలు అభివృద్ధి చేయాలి

**సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

బేగంపేట జులై 9, ప్రభాతవార్త : సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆషాడ బోనాల జాతర సందర్భంగా అమ్మ వారిని సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆదివారం రాత్రి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ వారి ఆలయ పరిసరాలను ప్రభుత్వం వెయ్యి కోట్లతో అభివృద్ధి చేయాలని డిమాండ్ చేసారు. ఏడో తరమైన సురిటి రామేశ్వర్, కామేశ్వర్ లతో మాట్లాడటం జరిగిందని, వారు ఆలయానికి సంబంధించిన పలు విషయాలను తన దృష్టికి తీసుకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఉజ్జయినీ మహాకాళీ దేవాలయం ఎంతో చరిత్ర కలిగిన దేవాలయమని, గతంలో కూడా ఆలయానికి వచ్చి అమ్మ వారిని దర్శించుకున్నానన్నారు. అమ్మ వారు ప్రజలందరినీ చల్లంగా చూడాలని కోరారు.

## కనకదుర్గమ్మ దేవాలయంలో పూజలు

పురానాపూల్, జూలై 9 ప్రభాతవార్త : శాంతి స్వరూపిణిగా అదిపరాశక్తిగా పురానాపూల్ స్వామి వివేకనందనగర్ బస్తీలో కనకదుర్గమ్మగా వెలసిఎంతో ప్రసిద్ది చెందింది. నాటినుంచి నేటి వరకు భక్తుల పాలిట కొంగుబంగారం కొర్కెలను తీర్చే కల్పవల్లిగా విరాజిల్లుతుందిఆషాడ మాసంబోనాల ఉత్సవాలను పురస్కరించుకుని స్వామివివేకనందనగర్ కనకదుర్గ దేవాలయంలో ఘటాల ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శనివారం నుంచి ఆదివారం తెల్లవారు జాము వరకు భజన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఘట్టానికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఘట్టాని బ్యాండ్ మేళాల మధ్య పార్థివాడ, శివనగర్, గల్బవీధి, గొల్లకిడికి, మురలీనగర్‌ల మీదుగా కనకదుర్గ దేవాలయానికి చేరుకుంది. అమ్మవారి ఘట్టానికి సాకాలు పోసి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ ఎం.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## హోంమంత్రిని మహమ్ముద్ అలీని కలిసిన బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్.ఆనంద్ కుమార్‌గౌడ్



అఫ్జల్‌గంజ్, జూలై 9ప్రభాతవార్త: నాంపల్లి నియోజక వర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ సిహెచ్. ఆనంద్ కుమార్‌గౌడ్ తెలంగాణ హోం శాఖ మంత్రి మహమ్ముద్‌అలీని కలిసి బోనాల ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈనెల 16,17వ తేదిలల్లో జరిగే తెలంగాణ ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని బజార్ ఘాట్‌లోని చారిత్రాత్మకమైన ఏడుగుళ్ల అమ్మవారి దేవాలయంలో జరిగే బోనాల ఉత్సవాలకు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రధాని మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రవిప్రసాద్ గౌడ్ తదితరులు

## మోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం

సికింద్రాబాద్, జులై 9 ప్రభాతవార్తః ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థికశక్తిగా చేశారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పి. రవిప్రసాద్ గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వివిద అభివృద్ధి పనులకు ప్రధాని నరేంద్రమోడీ రూ. 6వేల 100 కోట్లతో శంకుస్థాపనలు చేసినందుకు ఆయన చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ స్వరూపాగౌడ్ ఆధ్వర్యంలో వారాసిగూడ చౌరస్తా వద్ద క్షీరాభిషేకం జరిపారు. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల వల్ల వేలాది మందికి ఉపాధి అవకాశాలు కలుగుతాయని తెలిపారు. ముఖ్యంగా వరంగల్‌లో రైల్వేకోచ్ ఫ్యాక్టరీ వల్ల అనేక కుటుంబాలు బాగుపడతాయని చెప్పారు. ఈ కార్యాక్రమంలో నాగేశ్వర్‌రెడ్డి, రాజు, దత్తు, కుమార్, బైరి సురేష్, నాగేష్, సత్యనారాయణ, మల్లేశ్వర్‌రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జెపి నడ్డాకు స్వాగతం పలికిన కేశబోయని శ్రీధర్



సైఫాబాద్, జులై 9 ప్రభాతవార్త: దక్షిణాది రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు, సంఘటన ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జీల సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి.నడ్డా ఆదివారం హైదరాబాద్ నగరానికి విచ్చేశారు. ఆయనకు బేగంపేట విమానాశ్రయంలో హైదరాబాద్ జిల్లా ఓబిసి మోర్చా నగర ప్రధాన కార్యదర్శి కేశబోయిన శ్రీధర్ ఘనంగా స్వాగతం పలికారు.

## ఏబీసీడీ వర్గీకరణ సాధిద్దాం



జెండా ఆవిష్కరిస్తున్న ఎంఆర్‌పీఎస్ నేతలు

ధర్నాచౌక్, జూలై 9, ప్రభాతవార్త: ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏబీసీడీ వర్గీకరణ సాధిద్దామని ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ వేడుకలలో భాగంగా ముషీరాబాద్ నియోజకవర్గం భోలక్‌పూర్‌లోని ఇంద్రానగర్‌లో ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంఎస్‌పీ, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు గండి కృష్ణ మాదిగ హాజరై డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బాబూ జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు సంఘపాక భాస్కర్, బస్తీ నాయకులు నందగిరి నర్సింగరావు, చిలక ఎల్లయ్య మాదిగ, దశరథ్, ఇల్లెందు ఎల్లయ్య మాదిగ నంది జీవన్ మాదిగ, ఎం.శ్రీనివాస్‌మాదిగ, విజయ్ మాదిగ, మహాత్మానగర్ మాదిగ సంఘం అధ్యక్షులు గోకారపు జంగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## విఖ్యాత గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతి

చిక్కడపల్లి, జూలై 9 ప్రభాతవార్త: పుణ్యభూమి నాదేశం నమో నమామి పాటను ఉత్తేజంతో పాడి గాయనీ పరిమళ ప్రేక్షకులను మంత్రముగ్దులను చేశారు. ఆదివారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో పరస పరిమళ ఫౌండేషన్ నిర్వహణలో విఖ్యాత గాయకుడు ఎస్పీ.బాలసుబ్రహ్మణ్యం జయంతి సందర్భంగా గాయనీ గాయకులు పరిమళ, లక్ష్మిప్రియ, బ్రహ్మాచారి, శ్రీనివాస్‌లతో కలిసి పలు మధురమైన గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు హాజరై గాయని పరిమళతో పాటు కొండలరావును సత్కరించి అభినందించారు. అమ్మాట్రస్ట్ అధినేత మల్లెపూల వెంకటరమణ, ఎల్పి.రావు, పాల్గొన్నారు.

## బీసీ, ఎంబీసీ, డిఎన్టీ కులాలకు 60 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలి



ప్రసంగిస్తున్న తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షుడు కెపి.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్ రావు

హైదరాబాద్, జూలై 9 ప్రభాతవార్త: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ, ఎంబీసీ, డిఎన్టీ కులాలకు 60 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే టికెట్లను కేటాయించాలని అన్ని రాజకీయ పార్టీలను తెలంగాణ బీసీ జాగృతి అధ్యక్షుడు కెపి.మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి కత్తుల సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని బర్కత్‌పురలోని తెలంగాణ బీజీ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. బీసీలను చైతన్యవంతులను చేయడానికి హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవేళ్ళ, భువనగిరి పార్లమెంట్‌లలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలను జూలై 20 నుంచి ఆగస్టు 25వ తేదీ వరకు నిర్వహించబోతున్నామని, ఆ నియోజకవర్గాలకు సంబంధించిన అన్ని రాజకీయ పార్టీల బీసీ నాయకులను, కుల సంఘాలను, బీసీ సంఘాలు, మేధావులు, విద్యావంతులైన యువతీ, యువకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సమాలోచనలతో చట్టసభల్లో బీసీలకు 60శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంబీసీలకు ప్రకటించిన ఆత్మగౌరవ భవనాల నిర్మాణం, ఇప్పటికే పూర్తి కాలేదని, వాటిని వెంటనే పూర్తి చేయాలని, కేంద్రప్రభుత్వం బీసీ కుల గణన చేపట్టాలని, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని, చట్టసభల్లో బీసీ రిజర్వేషన్‌లు కేటాయించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఆయా అంశాలపై కూడా అన్ని నియోజకవర్గాల్లో రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ బి.లింగం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి పాతకోటి మహేష్, అంబర్‌పేట నియోజకవర్గం కన్వీనర్ దిలీప్‌కుమార్ నేత, లాలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న మంత్రి హరీష్‌రావు

## వైశ్యసదన్, గౌడ ఫంక్షన్‌హాల్ పనులు త్వరగా పూర్తిచేయాలి

**మంత్రి హరీష్‌రావు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** వైశ్యసదన్, గౌడ ఫంక్షన్ హాల్ మిగులు పనులు నెలలోగా పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేట శివారులో జీ+1 విధానంలో నిర్మించిన వైద్య సదనం, రేణుకా ఎల్లమ్మ దేవాలయ సమీపంలో గౌడ ఫంక్షన్ హాల్ పనులను మంత్రి హరీష్‌రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికే వైశ్య సదన్ మోడల్‌గా నిర్మించడం జరుగుతుందన్నారు. అత్మగౌరవ ప్రతీకగా సిద్దిపేట గౌడ ఫంక్షన్ హాల్ నిర్మించడం జరుగుతుందన్నారు. వైశ్య సదనం ప్రధాన పనులు పూర్తికాగా పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అయనవెంట సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు రాజనర్సు, అర్యవైశ్య, గౌడ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి వృత్తికి అండగా బిఆర్ఎస్ సర్కార్

**కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీను**



కెసిఆర్, హరీష్‌రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న కుమ్మర్లు

**సిద్దిపేట రూరల్, జూలై 9, ప్రభాతవార్త :** ప్లాస్టిక్ భూతం రాకతో కనుమరుగుదశకు చేరుకున్న కుమ్మరివృత్తికి అండగా నిలుస్తున్న సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావులకు జిల్లా కుమ్మరి సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీను కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు అదివారం కుమ్మరి మోడల్ ప్రాజెక్టుకు రూ.2.20 కోట్లు కేటాయించినందులకు పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావుల చిత్రపటానికు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 60 యేండ్ల సమైక్య పాలనలో కుమ్మరి వృత్తిని అదుకునే చర్యలు చేపట్టలేదన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలోనే కులవృత్తులకు మళ్ళీ పునర్జీవం పోసుకుంటున్నాయని తెలిపారు. అంతరించిపోతున్న దశలో ఉన్న కుమ్మరి వృత్తిని సర్కార్ ప్రోత్సహిస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టుతో 800 కుటుంబాల్లో వెలుగులు నిండుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 33వ వార్డు బిఆర్ఎస్‌వి నూతన కమిటీ



బిఆర్ఎస్‌వి 33వ వార్డు నూతన కమిటీ దృశ్యం

**సిద్దిపేట రూరల్, జూలై 9, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలోని 33వ వార్డులో మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు కౌన్సిలర్ తస్లీమ్‌బేగమ్ అబ్దుల్ మొయిజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌వి వార్డు నూతనకమిటీని ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్‌వి విద్యార్థి విభాగం అధ్యక్షులుగా షేక్ అద్నాన్‌ను నియమించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి పెద్ద ఎత్తున ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసిందన్నారు. బిఆర్ఎస్ సర్కారు విద్యరంగానికి పెద్దపీట వేస్తుందన్నారు. మంత్రి హరీష్‌రావు సహకారంతో యువతి, యువకులకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిద్దిపేట ఇప్పటికే విద్యా క్షేత్రంగా మారిపోయిందన్నారు. బిఆర్ఎస్‌వి పట్టణ అధ్యక్షులు మైపాల్‌గౌడ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి పట్టణ ఉపాధ్యక్షులు రాము, వార్డు అధ్యక్షుడు ఇబుదల్లాహ్‌ఖురేసి, ముదిగొండ శ్రీనివాస్, గోరే మియా, జాకీర్, సమీర్, ఖయ్యుమ్‌పాషా, షాహెద్‌హుస్సేన్ పాల్గొన్నారు.

## సిద్దప్ప రచనలకు గుర్తింపునిచ్చిన రాష్ట్ర ప్రభుత్వం



సిద్దప్ప వరకవి పూలమాల వేసి నివాళులరిపస్తున్న ఎంపిపి కొక్కుల కీర్తి

**కోహెడ, జూలై 9, ప్రభాతవార్త :** తెలంగాణ కవిగా గుర్తింపు పొందిన కోహెడ మండలం గుండారెడ్డిపల్లికి చెందిన సిద్దప్ప వరకవిగా ఉన్నత స్థాయిలో నిలిచాడని ఎంపిపి కొక్కుల కీర్తి వ్యాఖ్యానించారు. ఆదివారం సిద్దప్ప వరకవి 120వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కీర్తి గ్రామ సర్పంచ్ ఓరుంటి అశోక్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు సుతారి కళ్యాణి కనకయ్యలతో కలిసి వరకవి ఆశ్రమంలో పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సిద్దప్ప రచనలును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయన ఆశ్రమాన్ని అభివృద్ధి దిశకు తీసుకువస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆయన కుమారులు మాణిక్యలింగం, ఉప సర్పంచ్ రాములు, కోఆప్షన్‌సభ్యులు సంజీవరెడ్డి, కనకయ్య, ఉపాధ్యాయులు సత్యనారాయణ, శ్రీకాంత్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌తోనే గ్రామాల సమగ్రాభివృద్ధి

**యాచారం, జూలై 9 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అయ్యారిగూడెంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కశ్రమోని పద్మ మల్లేష్‌యాదవ్, బిఆర్ఎస్ నాయకులు ఎన్.కుమార్, సోషల్ మీడియా కన్వీనర్ పి.మహేష్‌లు సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందజేయాలని, ఇంకా లబ్దిచేకూరని వారి గురించి చర్చించారు. రానున్న రోజుల్లో ఖచ్చితంగా గులాబి జెండా రెపరెపలాడుతుందని, గ్రామంలో కార్యకర్తలు, పార్టీ పెద్దలు పార్టీ అభివృద్ధికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు వనం కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, బాణావత్ రాజునాయక్, మండలి గోపాల్, కొప్పుబుగ్గ రాములు, రమేష్, సాటురాజు, పసుపుల శివరాజు, కందికంటి పాండు, కొప్పు నరేష్, కొప్పు నరసింహ, మూలి జంగయ్య, కందికంటి గణేష్, వల్లబోతు రాములు, కొప్పు వెంకటేష్, నక్క వెంకటేష్ యాదవ్, కొప్పు సంజీవ, మండలి మల్లయ్య, మండలి నారయ్య, కొప్పు అంజయ్య, మండలి వెంకటమ్మ, కొప్పు పోచమ్మ, బొమ్మ రాజు అంజమ్మ, కొప్పు సత్తెమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిసి గురుకుల పాఠశాలను అల్లాదుర్గంలోనే కొనసాగించాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

**అల్లాదుర్గం, జూలై 9 ప్రభాతవార్త:** బీసీ గురుకుల పాఠశాలను అల్లాదుర్గంలో కొనసాగించాలని అల్లాదుర్గం నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు బ్రహ్మం, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు రాములు అన్నారు. ఆదివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అల్లాదుర్గం కేంద్రంగా రేగోడ్, టేక్మాల్, అల్లాదుర్గం మండలాల పేద బీసీ విద్యార్థుల కోసం మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలను మంజూరు చేసి నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఇంకా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెన్ నియోజకర్గంలోని చిన్న కంజర్లలోనే కొనసాగుతుందన్నారు. ఈ విషయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇట్టి పాఠశాల ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు, మంత్రి హరీష్‌రావుకు వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ కనీసం ఈ విద్యా సంవత్సరమైనా అల్లాదుర్గం మండలానికి గురుకుల పాఠశాల తీసుకొస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ పాఠశాలను రాయికోడ్ మండలం లేదా వట్‌పల్లి మండలానికి తరలిస్తున్నట్లుగా తమకు తెలిసిందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అల్లాదుర్గం అభివృద్ధి విషయంలో అన్ని పార్టీల నాయకులు కలిసి రావాలని వారు కోరారు. ఇప్పటికైనా స్థానిక నాయులైన ఎంపీపీ, జెడ్పీటీసీ పట్టించుకోవాలని కోరుతున్నామన్నారు. గతంలో కూడా ఈ మండలం గురించి ఎవరూ పట్టించుకోకే మార్కెట్ యార్డు, మోడల్ స్కూల్ ఇక్కడి నుండి తరలిపోయాయని గుర్తు చేశారు. అధికార పార్టీ నాయకులు అల్లాదుర్గం జూనియర్ కళాశాలలో బీసీ గురుకుల పాఠశాలను తాత్కాలికంగా ఏర్పాటు చేసి, అల్లాదుర్గం బాలికల ఎస్సీ హాస్టల్ భవనం ఖాళీగా ఉందని, ఇట్టి భవనంలోకి జూనియర్ కళాశాలను తరలిస్తే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల దృష్టికి మరోసారి తీసుకెళ్తున్నామన్నారు. వీలుకాని పక్షంలో గురుకుల పాఠశాలను అల్లాదుర్గం, రేగోడ్, టేక్మాల్ మండలాల్లో ఎక్కడ భవనం అందుబాటులో ఉంటే అక్కడ ఏర్పాటు చేసినా మంచిదే కానీ, సంగారెడ్డి జిల్లాలో ఇతర మంలాలకు తరలిస్తే తాము సహించేది లేదన్నారు. దిని కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని వారు హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు గురుకుల పాఠశాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అల్లాదుర్గంలో గురుకుల పాఠశాల ఏర్పాటుకు తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బేతయ్య, కృష్ణ, బద్రీనాథ్, రామయ్య, వీరయ్య స్వామి పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌దే విజయం : మాజీ ఎమ్మెల్యే

**ఆమనగల్లు, జూలై 9, ప్రభాతవార్త :** ప్రజా వ్యతిరేక పాలన అవలభిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పట్ల ప్రజలు విసిగెత్తిపోయారని, రానున్న ఎన్నికలలో ప్రజలు బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే, ఏఐసిసి సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అటు బీజేపి, ఇటు బీఆర్ఎస్ పార్టీలు పూర్తిగా విఫలం చెందాయని ఆయన విమర్శించారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే చల్లా ఆమనగల్లు పట్టణంలో పర్యటించారు. ఈసందర్భంగా వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ సుస్థిర సంక్షేమాభివృద్దిని ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నుండి కాంక్షిస్తున్నారన్నారు. కర్ణాటక ఫలితాలు తెలంగాణలో సైతం పునరావృత్తం అవుతాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలనను ప్రజలు ఛీత్కరిస్తున్నారని ఆరోపించారు. పోరాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణలో సుధీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోలేకపోతున్నాయని వంశీ మండిపడ్డారు. ముఖ్యమంత్రి ప్రవేశపెడుతున్న ఏఒక్క పథకం సక్రమంగా అమలు కావడంలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెడుతున్న ప్రతి పథకం తొలి విడతకే పరిమితం అవుతుందని, మలి విడత దరఖాస్తులు బుట్టదాఖలు అవుతున్నాయని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజాధనం లూటీ అవుతున్నది, ప్రచారానికి విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చరని వంశీచంద్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

**కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం**

పట్టణానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ సీనియర్ కార్యకర్త పాతకోట రాజు తండ్రి రాములు ఈమధ్యనే కన్నుమూసాడు. విషయం తెలుసుకున్న వంశీచంద్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆదివారోం రాజు ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేయడమే కాకుండా వ్యక్తిగతంగా రూ. 5వేలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కృష్ణానాయక్, ఖాదర్, జిల్లా కార్యవర్గసభ్యులు వస్పుల శ్రీశైలం, తాలూకా కార్యదర్శి రాఘవేందర్, సురేష్‌నాయక్, కరీం, వస్పుల శ్రీకాంత్, శేఖర్, హరిలాల్, ఫరీద్ పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో నాణ్యతను పాటించాలి : వైస్ ఎంపిపి

**ఆమనగల్లు, జూలై09, ప్రభాతవార్త:** ప్రజా అవసరాలను తీర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆమనగల్లు మండల పరిషత్ వైస్ చైర్మన్ జక్కు అనంతరెడ్డి అన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో చేపట్టాలని అప్పుడే అవి సుధీర్ఘకాలంగా ప్రజలకు సేవలందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో రూ. 1.10లక్షలతో నిర్మిస్తున్న అండర్ డ్రైనేజీ పనులను ఆయన తనిఖీ చేశారు. గుత్తేదారుతో మాట్లాడి పనులను నాణ్యత ప్రమాణలతో సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అనంతరం అక్కడికి వచ్చిన ప్రజలతో మాట్లాడి మండలాభివృద్దికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్దికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీఠ వేస్తుందని అన్నారు. మంగళపల్లి గ్రామంలో సిసిరోడ్లు, అండర్ డ్రైనేజీ, వైకుంఠధామం వంటి అభివృద్ది పనులు పూర్తయ్యాయని, త్వరలోనే మహిళా సమైక్య భవన నిర్మాణం చేపడతామని చెప్పారు. కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సహకారంతో మండలంలోని అన్ని గ్రామాలకు సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రణాళికబద్దంగా ముందుకు సాగుతున్నామని జక్కు అనంతరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు గండికోట శంకర్, మురళీ, చంద్రమౌళి, మాధవరెడ్డి, నర్సింహ్మా, కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నిరుద్యోగ యువత జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- పాలమూరు ట్రస్ట్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి**

**షాద్‌నగర్, జూలై 9,(ప్రభాతవార్త) :** షాద్‌నగర్ ప్రాంత నిరుద్యోగ యువత కోసం పాలమూరు ఛారీటబుల్ ట్రస్ట్, శ్రేయాన్ కన్సల్టెన్సీ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్‌మేళాను నిర్వహిస్తున్నామని ఆదివారం పాలమూరు ట్రస్ట్ చైర్మన్ పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తన స్వగృహంలో మీడియా సమావేశం నిర్వహించి పూర్తి వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 15, 16, 17వ తేదిలలో పట్టణంలోని హాజీపల్లి రోడ్డులో ఉన్న ఈడెన్‌ప్లాజా ఫంక్షన్ హాల్‌లో నిరుద్యోగ జాబ్‌మేళా నిర్వహిస్తున్నామని, దీనిని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలనిన ఆయన పిలుపునిచ్చారు. సుమారు 120కి పైగా కంపెనీలు ఈ జాబ్‌మేళాకు వస్తున్నాయని, 5000 ఉద్యోగాలకు అవకాశం ఉందని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాని ఉపయోగించుకొని ఇష్టమైన కంపెనీలో ఉద్యోగానికి ధరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. ఈ జాబ్ మేళాలో 10వ తరగతి నుంచి ఎం.ఫార్మసీ, పీజీ వరకు ఎవరైనా రావచ్చు అని వారి అర్హతకు తగ్గ విధంగా జాబ్‌లు చూసుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ సర్టిఫికెట్ల జిరాక్స్, పాస్‌ఫోటోలు తప్పని సరిగా జాబ్‌మేళాకు తీసుకురావాలని సూచించారు. ఐటీ, ఐటీఈఎస్, కోర్, మేనేజ్‌మెంట్, ఫార్మ, బ్యాంకింగ్ వంటి రంగాల్లోని పెద్ద పెద్ద కంపెనీలు ఈ జాబ్ మేళాకు వస్తున్నాయని, ఇంటర్వ్యూలకు హాజరైన తగిన కంపెనీల్లో జాబ్ పొందాలని వారు సూచించారు. అనంతరం జాబ్‌మేలా కరపత్రాలను,, పోస్టర్లను విడుదల చేశారు. పాలమూరు ట్రస్ట్, శ్రేయాన్ కన్సల్టెన్సీ నిర్వాహకులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బరిలో బంటి ఖాయం...

**పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతూ .. సీనియర్లతో సమన్వయానికి సమిష్టి కృషి**

**యాచారం, జూలై 9 ప్రభాతవార్త :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో బిఆర్ఎస్ క్యాడర్‌లో విశ్వాసాన్ని పెంపొందించి ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, సీనియర్ నాయకులు పటిష్టంగా తయారు చేశారు. టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పార్టీ క్రియాశీల నేత మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అనుచరగణంతో ఇబ్రహీంపట్నంలో ప్రతిష్టాత్మకంగా పార్టీ అభివృద్దికి కృషి చేస్తూ కార్యకర్తలను నాయకులను ఏకతాటిపైకి తీసుకువచ్చారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దేందుకు ప్రతిక్షణం సన్నద్ధమవుతున్నారు. నాయకులు, కార్యకర్తలు, బంటి యూత్ ఫోర్స్ నిరంతరం సమావేశాలు, ఎన్నికలకు సమాయాత్తమవుతూ పనులు చేస్తున్నారు. విజయం సాధించాలంటే అందరినీ కలుపుకుపోతూ బలమైన నాయకులను కార్యకర్తలకు ఏకతటిపై తీసుకురావడానికి ఎంతగానో కృషి చేస్తున్నారు. కొందరు సీనియర్లు బంటి రంగంలోకి వస్తే వెనుకడుగు వేసిన వారందరినీ మెప్పించేందుకు బంటి ఫోర్స్ సైనికులు పనిచేస్తున్నారు.

## యాచారంలో నిలిచిపోయిన పారిశుధ్య పనులు

**యాచారం, జూలై 9 ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది చేపట్టిన సమ్మె ఫలితంగా మండల పరిధిలోని ధర్మన్నగూడెం గ్రామంలో పారిశుధ్య పనులు నిలిచిపోయాయని గ్రామ సర్పంచ్ మండల భాషయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుంది. వర్షాకాలం సీజన్ ప్రారంభమైనందున వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పలువురు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో తాగు నీటి సరఫరా లేక ప్రజలకు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామంలో, గ్రామం చుట్టుపక్కల నాటినటువంటి మొక్కలు నీరు లేక ఎండిపో తున్నాయి. సాయ ంత్రం వీధిలైట్లు వేయకపోవడంతో గ్రామం అంధకారంలో ఉంది. గ్రామ స్తులంతా ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారి సమస్యల ను వెంటనే పరిష్కరించి సిబ్బంది అంతా తిరిగి పనుల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

**యాచారం, జూలై 9 ప్రభాతవార్త :** యాచారం మండలంలోని యాచారం, గౌండ్లగూడ, మొగుళ్లవంపు గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీలను ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నర్సింహ తెలిపారు. గ్రామశాఖ అధ్యకులుగా వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మస్కు అనిల్, ఉపాధ్యక్షులుగా భాష, గడ్డం కృష్ణ, సలహాదారులుగా గడల అంజయ్య, బేగరి లక్ష్మయ్య, యాచారం మండల ఉపాధ్యక్షులుగా బోయిని వెంకటయ్యలను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు మాజీ చైర్మన్ నాయిని సుదర్శన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గడ్డి రామకృష్ణ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్, నాయకులు సుధీర్‌రెడ్డి, జయప్రకాష్, అంజయ్య, వెంకటయ్య, అబ్బయ్య, పాశం పెంటయ్య, మస్కు మహేందర్, రాఘవరెడ్డి, జోగు గణేష్, దశరథరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పాషా పాల్గొన్నారు.

## పర్సాపూర్‌లో గ్రామ దేవతకు బోనాల ఉత్సవాలు

**కొడంగల్, జూలై 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామంలో గ్రామదేవత మైసమ్మ తల్లికి మహిళలు బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అషాడ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం గ్రామంలోని మైసమ్మ తల్లి గ్రామదేవత బోనాలతో ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలోని మహిళలు తలపై బోనాలతో ఊరేగింపుగా తరలివెళ్ళి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి పిల్లా పాపలతో చల్లగా ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సయ్యద్ అంజద్ గ్రామదేవత మైసమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతు గ్రామ ప్రజలు చల్లగా సుఖసంతోషాలతో ఉండాలని వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనార్దన్, లాలు, నాగప్ప, ఎంపీటీసీ గోవిందమ్మ, బుగ్గప్ప, ఉపసర్పంచ్ మొగులయ్య, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నిస్తే బెదిరింపులకు దిగుతారా..?

**దౌల్తాబాద్, జూలై 9, ప్రభాతవార్త :**

దౌల్తాబాద్ మండల కేంద్రంలో పలు సమస్యలపై అధికార పార్టీ నాయకులను యువకులు ప్రశ్నిస్తే ఓర్చుకోలేని నాయకులు నోటికొచ్చినట్లు తిడుతూ కుటుంబ సభ్యులకు ఫోన్‌లు చేసి బెదిరిస్తున్నారని ఎంపీటీసీ మంజుల దస్తప్ప ఆరోపించారు. ఆదివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్క రించాలని కోరితే దాడులకు దిగడం హేయమైన చర్య అన్నారు. మండలంలో అధికార పార్టీ నాయకులు రౌడి రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాగే అహంకారం కొనసాగితే ఊరుకోమని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

## ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

**మాడ్గుల, జూలై 9, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని ఆర్కపల్లి నుండి పల్గుతాండ గ్రామపంచాయితీ లోని పడమటితాండ వరకు1.80లక్షల నిధులతో బిటి రోడ్డు, జర్పులతాండ నుండి దుబ్బతాండ, చెట్లగుట్టతాండ వరకు 2.70లక్షలతో నిధులతో బిటి రోడ్డుకు కుబ్యతాండ నుండి దుబ్బతాండ వరకు 1.60లక్షల నిధులతో బిటి రోడ్డు మక్తతాండ నుండి జర్పులతాండ వరకు 90లక్షల నిధులతో బిటి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు 60 ఏళ్ల నుండి చేయాలేని ఎన్నో అభివృద్ది పనులను సియం కెసిఆర్ ఆధ్వర్యంలో తొమ్మిదేళ్లలో చేపట్టి నట్లు తెలిపారు. గిరిజన తాండలను గ్రామపంచాయితీగా ఏర్పటు చేసి ప్రత్యేక నిధుల ద్వార అభివృద్ధి చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. గిరిజనులకు పదిశాతం రిజర్వేషన్ కల్పించి గిరుజనులపై సియం తన ప్రేమను చాటుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జర్పులతాండ సర్పచ్ జర్పుల హీరదేవి, పల్గుతాండ సర్పంచ్ వాసురాం నాయక్, ఆర్కపల్లి, కలకొండ ఎంపిటిసి సభ్యులు జ్యోతిరాజశేకర్‌రెడ్డి, ఎమిరెడ్డి జైపాల్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్‌నాయక్, రైతుసమన్వయ కమిటి జిల్లా నాయకులు కృష్ణరెడ్డి మాజీ జడ్పీటిసి సభ్యులు పగడాల రవితేజ, లాలయ్యగౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ నిరంజన్, గోపినాయక్, బ్రహ్మం, జంగయ్య, జాజిరెడ్డి, ఆరోగ్యరెడ్డి, యాదిరెడ్డి, విష్ణు, మహేష్, ఏర్పుల బిక్కయ్య, తోలు తిర్పతయ్య, ఆనంద్, శ్రీను, జమీల్ తదితరులు పాల్గొన్నారు.



టెన్త్‌లో 10 జిపిఎ సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న దృశ్యం

## విద్యతో యాదవ జాతి సర్వతో ముఖాభివృద్ధి

**యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్‌యాదవ్**

**సిద్దిపేట రూరల్, జూలై 9, ప్రభాతవార్త :** విద్యా ద్వారానే యాదవ జాతి సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా విద్యావంతుల వేదిక అధ్వర్యంలో మామిండ్ల ఐలయ్య యాదవ్ అధ్యక్షతన కరీంనగర్ రోడ్డులోని శ్రీ కృష్ణ యాదవ ఫంక్షన్ హాల్‌లో అదివారం టెన్త్‌లో 10 జిపిఎ సాధించిన విద్యార్థులకు పురస్కారం, తల్లిదండ్రులకు సత్కారం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ యాదవులు అర్థికంగా ఓ మేరకు మెరుగ్గా ఉన్న విద్యా పరంగా చాలా వెనుకంజలో ఉన్నామని తెలిపారు. ఇలాంటి ప్రోత్సాహకాలు విద్యార్థులల్లో నూతన ఉత్సాహం నింపుతుందన్నారు. యాదవ విద్యార్థుల సన్మాన కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల కాపారుల సహకార సంఘం చైర్మన్ పోచబోయిన శ్రీహరి యాదవ్ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు మల్లయ్య యాదవ్, బాలమల్లు యాదవ్, బొల్లు రాము యాదవ్, చంద్రశేఖర్ యాదవ్ రాజేశం యాదవ్, రాజు యాదవ్, పర్శరాములు యాదవ్, పయ్యావుల ఎల్లం యాదవ్, రమేష్ యాదవ్, తిరుపతి యాదవ్, అశోక్ యాదవ్, నాగరాజు యాదవ్, నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు నమ్మొద్దు : ఎమ్మెల్యే

**మాడ్గుల, జూలై 9, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలో నూతనం గా ఏర్పాటు కానున్న ఇర్విన్ మండలం పై కొంత మంది ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కల్వకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. ఆదివారం మండలంలోని పలు అభి వృద్ధి పనులకు శంకస్థాపన అనంతరం జర్పులతాండలో మాజీ ఎంపిపి జైపాల్‌నాయక్ నివాసంలో ఏర్పటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంత మంది కావలని పని గట్టుకొని ఇర్విన్ మండలంపై విషపూరితమైన ప్రచారం చేస్తున్నారన్నారు. నూతన మండలం ఆయితే నాగర్ కర్నూల్ జిల్లా కలుపుతారని విషప్ర చారం చేసి అపోహాలు గురి చేస్తున్నారన్నారు. వాటిని ప్రజలు నమ్మొదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి గ్రామం రంగారెడ్డి జిల్లాలోనే కొనసాగుతుందన్నారు. మోసపూరితమైన ప్రచారాని నమ్మొద్దన్నారు. ఈకార్యక్రమంలో జర్పులతాండ సర్పచ్ జర్పుల హీరదేవి, పల్గుతాండ సర్పంచ్ వాసురాం నాయక్, ఆర్క పల్లి, కల కొండ ఎంపిటిసి సభ్యులు జ్యోతిరాజశేకర్‌రెడ్డి, ఎమిరెడ్డి జైపా ల్‌రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ రాజవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ జైపాల్‌నా యక్, రైతుసమన్వయ కమిటి జిల్లా నాయకులు కృష్ణరెడ్డి మాజీ జడ్పీటిసి సభ్యులు పగడాల రవితేజ, లాలయ్య గౌడ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ నిరంజన్, గోపినాయక్, బ్రహ్మం, జంగయ్య, జాజిరెడ్డి, ఆరోగ్యరెడ్డి, యాదిరెడ్డి, విష్ణు, మహేష్, ఏర్పుల బిక్క య్య, తోలు తిర్పతయ్య, పాల్గొన్నారు.

## సిసి రోడ్డును ప్రారంభించిన హరివర్ధన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జూలై 9, ప్రభాతవార్త**

ఘట్‌కేసర్ మండలం ఘనపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లింగాపురం గ్రామంలో సిసి రోడ్డును జడ్పీకాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ ఎస్.హరివర్ధన్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. సిసి రోడ్డు నిర్మాణం కోసం గ్రామ సర్పంచు బద్దం గోపాల్‌రెడ్డి తండ్రి బద్దం యాదిరెడ్డి 4లక్షల రూపాయలు విరాళంగంగ ఇచ్చారు. యాదిరెడ్డి విరాళంగ ఇచ్చిన రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం పని పూర్తి చేయించిన సర్పంచు గోపాల్‌రెడ్డి, పంచాయతీ పాలకవర్గం నిర్మాణం పూర్తిజరిగిన రోడ్డును నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, సర్పంచు గోపాల్‌రెడ్డి, పంచాయతీ పాలకవర్గం ఆహ్వానం మేరకు టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ కాంగ్రెస్ కోఆర్డినేటర్, జడ్పీఫ్లోర్‌లీడర్ హరివర్ధన్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగ హరివ ర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృద్దికి దాతలు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి గ్రామంలో ఆర్థికంగ స్థిరప డిన వారు గ్రామాల అభివృద్దికి దోహదపడితే గ్రామాలు మరింత అభివృద్ది సాధిస్తాయన్నారు. గ్రామాభివృద్దికి సహకరించిన బద్దం యాదిరెడ్డిని మనస్ఫూర్తిగ అభినందిస్తున్నట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచు పరమేశ్‌గౌడ్, మాజీ సర్పంచులు రూప్‌సింగ్‌నాయక్, వేముల మమతమ హేశ్‌గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రాజుగౌడ్, నియోజకవర్గ ఎస్టీసెల్ అధ్యక్షులు సురేశ్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు పాల డుగు పద్మ, బర్ల అనిత, ఫైల్ల లతారెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 23న బోనాల పండుగ

**ఘట్‌కేసర్, జూలై 9, ప్రభాతవార్త**

ఘట్‌కేసర్ మున్సిపాల్టీ పరిధిలో ఈ నెల 23వ తేదీన బోనాల పండుగను నిర్వహించటానికి తీర్మాణం చేయటం జరిగిందని ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావనిజంగయ్యాయాదవ్ పేర్కొన్నారు. ఆదివారం ఘట్‌కేసర్ మున్సిపల్ ఆవరణలో బోనాల పండుగ నిర్వహించటానికి పలువురు కులపెద్దలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ ఈ నెల మూడవ వారం 23వ తేదీన ఘట్‌కేసర్ మున్సిపాల్టీ పరిధిలో బోనాల పండుగను నిర్వహించటానికి చర్చించి నిర్ణయం తీసుకోవటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు బోనాల పండుగ సందర్భంగ పోలీసులకు అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, మాజీ ఎంపిపి బందారు దాసుగౌడ్, కౌన్సిలర్లు, బందారు అంజనేయులుగౌడ్, కడుపోల్ల మల్లేశ్, బత్తుల నరేశ్, కోఆప్షన్‌సభ్యులు ఎస్‌కె షౌకత్‌మియ, నాయకులు, కులపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 430 మందికి పరీక్షలు..మందుల పంపిణీ

**ఘట్‌కేసర్, జూలై 9, ప్రభాతవార్త**

ఘట్‌కేసర్ మండలంలోని ఎదులాబాద్ గ్రామపంచాయతీ ఆవరణలో ఆదివారం ఉచిత ఆరోగ్యశిబిరం జరిగింది. వెంకటాపూర్‌లోని నీలిమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో 430 మందికి బిపి, మధుమేహం, పలు రక్తపరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగ రోగులకు 50శాతం రాయితీని సంబంధించిన ఆరోగ్య కార్డులను అందజేశారు. వైద్యం కోసం ఉదయం నుంచి ప్రజలు విచ్చేసి పరీక్షలు చేయించుకున్నారు. నీలిమ 9కార్డులను 22మంది గర్భిణీమహిళలకు అందజేశారు. ప్రజాప్రతినిధులు శిబిరాన్ని సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. నీలిమ ఆసుపత్రి సిఒఓ ఎస్.నీలిమ, వైద్యులు సురేందర్, శ్రీకాంత్, హరీష్, సద్దమ్ అలీ, ప్రణవ్ పాల్గొన్నారు.

## ఇంటింటికీ కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారం

**ఆమనగల్లు, జూలై 9, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమం ఆకాంక్షిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను బీజేపీ శ్రేణులు జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఇంటింటికీ మోడీ పథకాల పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గడపగ డపకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. ఆదివారం ఆమనగల్లు మున్సిపాలిటీలోని 15వ వార్డు బూత్ అధ్యక్షుడు ముక్కెరి వెంకటేశ్, 180 బూత్ శక్తి కేంద్ర ఇంచార్జీ శెట్టిమళ్ళ చెన్నకేశవుల అధ్వర్యంలో బీజేపీ నాయకులు కార్యకర్తలు ప్రత్యేక సమావేశమై కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై కేంద్ర ప్రభుత్వ పనితీరును ప్రజలకు వివరించారు. దేశాభివృద్ది బీజేపీతోనే సాధ్యమన్నారు. సాహసోపేతమైన సంస్కరణలు చేపట్టి దేశ కీర్తి ప్రతిష్టతలను మోడీ విశ్వవ్యాప్తం చేశారని కౌన్సిలర్ చెక్కాల లక్ష్మణ్ కొనియాడారు. కార్యక్రమంలో బూత్ కార్యదర్శి టిల్లుయాదవ్, నాయకులు యాదగిరి, తల్లోజుశ్రీనివాస్, పాల్గొన్నారు.



రాజయ్యను గజమాలతో సత్కరిస్తున్న కార్మికులు

## ఐక్యంగా ఉంటే ఏదైనా సాధ్యం

**సిఐటియు జిల్లా అధ్యక్షుడు మల్లేష్, పార్లే ఆగ్రో యూనియన్ అధ్యక్షుడు రాజయ్య**

**పటాన్‌చెరువు, జూలై 9, ప్రభాతవార్త:** ఎనిమిదిన పరిశ్రమలో జరిగిన రెండవ చారిత్రాత్మక వేతన ఒప్పందంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేష్, పార్లే ఆగ్రో యూనియన్ అధ్యక్షులు కె.రాజయ్య అభివర్ణించారు. సీఐటియు కార్మికుల పక్షాన ఎల్లవేళలా ఉంటూ వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటుందని చెప్పారు. కార్మికులకు చట్టపరమైన సౌకర్యాలు కల్పిస్తూ మంచి వేతన ఒప్పందాలు చేయడం కేవలం సీఐటియూకే సాధ్యమన్నారు. కార్మికుల కోసం త్యాగాలు చేసేది సీఐటియునేనని కార్మికులు ఐక్యంగా ఉంటే ఏదైనా సాధ్యమవుతుందన్నడానికి పార్లే ఆగ్రో కార్మికులే నిదర్శనం అన్నారు. పోరాటాల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని మరో సారి రుజువు అయిందన్నారు.కార్యక్రమంలో సీఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగారెడ్డి, కిర్బీ నాయకులు సుధాకర్, తలారి శ్రీనివాస్, క్రౌన్ బీర్ నాయకులు శ్రీధర్, పార్లే యూనియన్ నాయకులు సంతోష్‌గౌడ్, జంగయ్య, కిరణ్, సుజిత్, సుధాకర్, రాజశేఖర్, రాములు జహంగీర్ పాల్గొన్నారు.

## ఘనంగా పద్మశాలీల ఆషాడ భోనాలు



కృష్ణనగర్‌లో పద్మశాలీలు భోనాలను ఊరేగిస్తున్న దృశ్యం

**సదాశివపేట, జూలై 9, ప్రభాతవార్త:** ఆషాడ మాసాన్ని పురస్కరించు కుని ఆదివారం పట్టణంలోని కృష్ణనగర్ కాలనీలో పద్మశాలీల ఆధ్వర్యంలో కాలనీలోని దుర్గమ్మ, పోచమ్మ అమ్మవార్లకు ఘనంగా భోనాల ఊరేగింపు తో వెళ్లి అమ్మవార్లకు సమర్పించారు. పట్టణంలోని ఆయా కాలనీలకు చెందిన భక్తులు తలపై భోనాలను పెట్టుకుని భక్తి శ్రద్దలతో ఆలయానికి చేరుకుని అమ్మవార్లకు సమర్పించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి వ్యక్తి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని అమ్మవార్లను భక్తులు వేడుకోవడం కానవచ్చింది. కార్యక్రమంలో పద్మాశాలి సంఘం అధ్యక్షులు రుద్ర లక్ష్మణ్, సంఘం బాధ్యులు సురేందర్, వొగ్గు గణేష్, నర్సింలు, ప్రతాప్, సాలె రాజు, ప్రసాద్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## మఠం భిక్షపతిని సన్మానించిన ఆత్మకూర్ నాగేష్



రాష్ట్ర ట్రేడ్ ప్రొమోషన్ చైర్మన్ మఠం భిక్షపతిని సన్మానిస్తున్న నాగేష్

**సదాశివపేట, జూలై 9, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ ప్రొమోషన్ చైర్మన్‌గా నియామకమైన మఠం భిక్షపతిని బిఆర్ఎస్ నాయకులు ఆత్మ కూర్ నాగేశ్ ఆదివారం ఘనంగా సన్మానించారు. తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగకుండా పాల్గొన్న మఠం భిక్షపతిని ప్రభుత్వం గుర్తించి పదవి కట్టబెట్టడం ఆనందంగా ఉందని ఆత్మకూర్ నాగేష్ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సిఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



సిఐ హనుమంత్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**కంగ్టి, జూలై 9, ప్రభాతవార్త:** పోలీసు ఠాణాలో సిఐగా బాధ్యతలు స్వీకరించిన జి హనుమంత్‌ను ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. సిఐని సన్మానించిన వారిలో మాజీ ఎంపిపి అధ్యక్షులు పండరి నాథ్ నాయక్, దామ నాగన్న, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు మల్‌రెడ్డి, నాయకులు బాబుపాటిల్, మస్తాన్, రాథోడ్ లక్ష్మన్, రాథోడ్ పరశురామ్ కాశీనాథ్ పాటిల్, భీమ్‌రావు పాటిల్, బాబు తదితరులు ఉన్నారు. ఈ సంద్భంగా సిఐగా బాధ్యలు చేపట్టిన జి హన్మంత్ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలకు ప్రతి ఒక్కరు తమ వంతు సహకారం అందించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటానని సిఐ హనుమంత్ ఎర్కొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**-10 గంటలకు 10 నిమిషాల్లో కార్పొరేటర్ సింధురెడ్డి**

**రామచంద్రాపురం, జూలై 9, ప్రభాతవార్త:** పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పిలుపు మేరకు ఆదివారం భారతీ నగర్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి 10 గంటలకు 10 నిమిషాల కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తన నివాస గృహంలో మొక్కల కుండీల్లో నిలిచిన నీటిని పారబోసి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఇంటి పరిసరాలను ఎవరికి వారు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యం తమ అదుపులో ఉంటుందన్నారు. ఇండ్ల నుంచి బయటకు వెళ్లే మురికినీరు డ్రైనేజీలోకి, ఇంకుడు గుంతల్లోకి వెళ్లేలా చూసుకోవాలని, దీంతో దోమలు తమ ఇంటి పరిసరాలకు చేరుకోవాలని, ఫలితంగా ఆరోగ్యంగా జీవనం సాగించే అవకాశాలు ఉంటాయని సూచించారు. కార్యక్రమంలో ఎంటమోలజీ ఏఈ శంకర్, సూపర్‌వైజర్ ఇజాజ్, ఎంటమాలజీ కార్మికులు ఉన్నారు.



భారతీనగర్‌లో కుండీలను శుభ్రం చేస్తున్న సింధురెడ్డి తదితరులు

# క్రమశిక్షణతో పెంచుదాం.. ఉన్నతులుగా ఎదగనిద్దాం...

**ఎమ్మెల్యే మాణిక్‌రావు**



విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** మొక్కై వంగనిదే మ్రానై వంగదు అన్న సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని, అందుకు పిల్లలను క్రమశిక్షణతో పెంచుకుని ఉన్నతులుగా స్థిరపడేం దుకు ప్రతిఒక్కరూ(తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు) కృషి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆదివారం పట్టణంలోని బసవ ఫంక్షన్‌హాల్‌లో జహీరాబాద్ డివిజన్ వీరశైవ లింగాయత్ ఉద్యోగుల నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజ రైన ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ వీరశైవ లింగాయత్ ఉద్యోగులు సమాజ అభివృద్ధికి కృషి చేస్తూ పిల్లలను ఉన్నతరంగాల్లో రాణించేలా చూసు కోవాలని సూచించారు. పిల్లలు ఉన్నతులుగా ఎదిగే వరకు తమ వంతు ప్రోత్సాహం అందించాలని వివరించారు. పట్టణంలోని శాంతినగర్, హౌజింగ్ బోర్డు ప్రాంతాల్లో ప్రార్థనలు చేసుకునేందుకు భవన నిర్మాణానికి స్థలాలను డిసిఎంఎస్ చైర్మన్ మల్కా పురం శివకుమార్‌తో కలిసి కృషిచేస్తానని వీరశైవుల వినతి మేరకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బిసిబంధు లింగాయత్‌లకు అందేలా ప్రభుత్వానికి విన్నవిస్తామ న్నారు. రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రత్ పాటిల్ మాట్లాడుతూ లింగాయత్‌లను ఓబిసిలో చేర్చేలా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపడం జరి గిందన్నారు. వీరశైవ లింగాయత్ ఉద్యోగుల సమ స్యల పరిష్కారానికి కృషి చేస్తానని డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నతులుగా ఎదిగే ఆస్కారం ఉంటుందని డిఎస్‌పి రఘు పేర్కొన్నారు.



ఉస్మాన్‌నగర్‌లో ఇండ్ల మధ్యలో పబ్లిక్ బాత్‌రూంలు నిర్మిస్తున్న దృశ్యం

## ఇండ్ల మధ్య పబ్లిక్ బాత్‌రూంలు

**రామచంద్రాపురం, జూలై 9, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్ నగర్ కాలనీలో నిర్మించిన వాటర్ ట్యాంక్ పరిసరాల్లో, ప్రజలు నివాసం ఉండే ఇండ్ల వద్ద పబ్లిక్ బాత్ రూంలు, మరుగుదొడ్లు నిర్మిస్తుండటంతో కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్ల మధ్యలో మరుగుదొడ్లు నిర్మిస్తే తాము అటుగా తిరిగాడటం ఎలా అని కాలనీ వాసులు ప్రశ్నిస్తున్నారు. కాలనీలో ఇండ్ల మధ్య మరుగుదొడ్ల నిర్మాణాన్ని వెంటనే ఆపేలా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు మున్సిపల్ కమీషనర్‌కు వినతి చేశారు. అధికారులు ఆదేశించినా మరుగుదొడ్ల నిర్మాణం ఆపేయకుంటే ఉస్మాన్‌నగర్‌కు చెందిన వార్డు మహిళలతో కలిసి కట్టిన మరుగుదొడ్లను కూల్చేస్తామని ఉస్మాన్‌నగర్ మాజీ ఉప సర్పంచ్, తెల్లాపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పర్సు శ్యామ్ హెచ్చరించారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న కారముంగి : ఎంపిటిసి



కారముంగిలో సిసి రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎంపిటిసి గడ్డ రమేష్

**నాగల్‌గిద్ద, జూలై 9, ప్రభాతవార్త:** మండలంలోని కారముంగి గ్రామం అభివృద్ధి పనులతో దూసుకుపోతోందని ఎంపిటిసి సభ్యులు గడ్డ రమేష్ పేర్కొ న్నారు. ఆదివారం కారముంగి గ్రామంలో కొనసాగుతున్న సిసి రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. నాణ్యతగా రోడ్డును నిర్మించాలని సూచించారు. ఆ సందర్భంగా ఎంపిటిసి సభ్యులు గడ్డ రమేష్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ప్రహ్లాద్ తదితరులు ఉన్నారు.

## బోనాల నిర్వహణపై సమావేశం



సమావేశంలో చర్చిస్తున్న దృశ్యం

**కొల్చారం, జూలై 9 ప్రభాతవార్త:** ఆషాఢ మాసంలో గ్రామ దేవతలు పోచమ్మకు, దుర్గమ్మకు ప్రతి ఏటా బోనాలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వ హించే బోనాలకు ఆదివారం కొల్చారం పంచాయితీలో సమావేశమై చర్చిం చారు.కార్యక్రమంలో వడ్ల ప్రభాకర్, జూలకంటి సంగమేశ్వర్, ప్రవీణ్, చౌరిగారి భాస్కర్, గంగసాని రాజిరెడ్డి, వనమాల శ్రీధర్, దేవన్నగారి శేఖర్, చౌరిగారి ప్రవీణ్, మాజీ సర్పంచి ఆశన్నగారి శ్రీశైలం, ఆశన్నగారి అంజం, ఆశన్నగారి కిష్టయ్య, సంజీవరావు, పాండ్ర వెంకటేశం, రాజేందర్‌గౌడ్; తమ్మలి సంతోష్, చౌరిగారి అంజయ్య, మనోహర్, నాగయ్య, రామకృష్ణగౌడ్, అవుసుల మురళి, పట్లోరి నర్సింలు, చాకలి కిష్టయ్య, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## గురుకుల రెసిడెన్షియల్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షుడిగా అనిల్‌కుమార్

**కొల్చారం, జూలై 9 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నేడు గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు కార్పోరేట్ తరహాలో విద్యను అందిస్తుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని నూతనంగా తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన వనమాల అనిల్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన కొల్చారంలోని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో తల్లి దండ్రులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ రెసిడె న్షియల్ ప్రిన్సిపాల్ జయలక్ష్మీ మాట్లాడుతూ విద్యార్థులకు కార్పోరేట్ తరహాలో బోధన జరుగుతుందని, తల్లిదండ్రులు ఏమీ బెంగ పెట్టుకోవద్దని, విద్యార్థులను తమ సొంత పిల్లలుగా చూసుకుంటున్నామని, ప్రతి సంవత్సరం పేరెంట్స్‌తో కమిటీ వేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే కమిటీలు వేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ గురుకుల రెసిడెన్షియల్ పేరెంట్స్ కమిటీ అధ్యక్షులుగా కొల్చారంగ్రామానికి చెందిన వనమాల అనిల్ కుమార్, ఉపాధ్యక్షు లుగా సుధారాణి, ప్రధాన కార్యదర్శి ఎన్. శామయ్య, ట్రెజరర్‌గా చంద్రయ్య, కమిటీ సభ్యులుగా భూమేష్, సుజాత, భాస్కర్, రవికుమార్, శ్రీకాంత్, నందిని వెంకటయ్య, నీరజ, రమేష్, వసంతలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షులు అనిల్ కుమార్ మాట్లాడుతూ కోతుల బెడద తీవ్రంగా ఉండటం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో కోతులు రాకుండా ఉండేందుకు విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో, దాతల సహకారంతో ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తామ న్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం



మురుగుకాల్వల నిర్మాణపనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్

## మేదపల్లిలో మురుగు కాల్వల నిర్మాణ పనులు ప్రారంభం

**ఝరాసంగం, జూలై 9, ప్రభాతవార్త:** మండలంలోని మేదపల్లి గ్రామంలోని కొత్త ఎస్సీకాలనీలో మురుగుకాల్వల నిర్మాణానికి సర్పంచ్ పరమేశ్వర్ పాటిల్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్ మాట్లాడుతూ స్పెషల్ డెవలప్‌మెంట్ నిధులతో కాల్వల నిర్మాణానికి నిధులు మంజూరు కాగా పనులను ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా గ్రామంలో దశల వారిగా పనులు చేపడుతున్నట్లు సర్పంచ్ పరమేశ్వర్‌పాటిల్ వివరించారు.

## వీరాంజనేయస్వామిని దర్శించుకున్న బిజెపి నేత అంజిరెడ్డి

**రామచంద్రాపురం, జూలై 9, ప్రభాతవార్త:** పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడ గ్రామంలో కొలువై ఉన్న వీరాంజనేయస్వామి ఆలయాన్ని ఆది వారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ సి అంజిరెడ్డి దర్శిం చుకున్నారు. ఆలయానికి చేరుకున్న సి.అంజిరెడ్డిని ఆలయ మర్యాదలతో అర్చ కులు ఘనంగా స్వాగతం పలికారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా అంజిరెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అంజిరెడ్డిని ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి బాధ్యులు అంజిరెడ్డిని శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షులు రామిరెడ్డి, ఆలయ కమిటి సభ్యులు నరసింహ, శంకర్, సల్మాన్ పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో బిఆర్ఎస్ నేత నరోత్తం



పట్టణంలో బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ నేత నరోత్తం

**జహీరాబాద్, జూలై 9, ప్రభాతవార్త:** పట్టణంలోని గడిలో కొలువై ఉన్న ఉరడమ్మ తల్లిని బిఆర్ఎస్ నేత వై నరోత్తం ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని ఆర్యనగర్‌లో ఆర్యకటిక సంఘం ఆధ్వర్యంలో, రాచన్నపేటలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన భోనాల ఉత్సవాల్లో నరోత్తం పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీకాంత్, రంగా అరుణ్ భాస్కర్, జగన్, సంతోష్, రాజు, చంగల్ జైపాల్, ఆనంద్, కిరణ్ పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో 5కె రన్



హుస్నాబాద్ ఎల్లమ్మచెరువుకట్టపై ఫైవ్‌కె, ఫ్రెండ్లీరన్ పాల్గొన్న ప్రజలు

**హుస్నాబాద్, జూలై 9, ప్రభాతవార్త :** హుస్నాబాద్ శ్రీరేణుకా ఎల్లమ్మ చెరువు కట్టపై హుస్నాబాద్ మున్సిపల్, పోలీస్‌శాఖ నేతృత్వంలో ఫైవ్‌కె రన్ (5కె ఫ్రెండ్లీ రన్ కార్యక్రమాన్ని ఆదివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ తోట మహేష్ పాల్గొని మారథాన్ రన్‌కు ఊపునిచ్చారు. ఈ సందర్భంగా సిఐ కిరణ్ మాట్లాడుతూ ఆగస్టు 6న సిద్దిపేట పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో హాఫ్ మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.ఈ హాఫ్ మారథాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు హుస్నాబాద్ ప్రాంత రన్నర్స్ అందరూ రిజిస్ట్రేషన్ చేసుకుని మారథాన్ కార్యక్రమంలో పాల్గొనాలని సిఐ కిరణ్ పిలుపునిచ్చారు. ఈ మారథాన్ కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించనున్నట్లు కిరణ్ పేర్కొన్నారు. విజేతలుగా నిలిచిన పురుషులు, మహిళలకు వేరువేరుగా నగదు బహుమతులను సైతం అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు ఆకుల వెంకట్ పాల్గొన్నారు.

## బ్రహ్మగర్జనకు తరలివెళ్లిన సంఘం నాయకులు

**కొడంగల్, జూలై 9ప్రభాతవార్త** బ్రహ్మణుల ఆత్మగౌరవ,హక్కుల సాధ న కోసం చేపట్టిన బ్రహ్మ గర్జన బహిరంగ సమావేశానికి కొడంగల్ నియోజకవర్గ నుంచి బ్రహ్మణ సంఘం నాయకులు తరలివెళ్ళారు. ఆదివారం హైద్రాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియం మైదానం, ఎల్‌బీ.నగర్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభకు డిఏఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు లోకూర్తి జయతీర్ధాచారీ, కిట్టుస్వామి,లక్ష్మీనారాయణ జ్యోషి, వాజీరాజ్‌రావు, సభాపతి ప్రకాష్ తదితరులు ప్రత్యేక వాహ నాల్లో హైద్రాబాద్‌కు తరలివెళ్ళారు.

## మానసిక ఆందోళనతో వివాహిత ఆత్మహత్య

**మెదక్ అర్బన్, జూలై 9 ప్రభాతవార్త:** మానసిక ఆందోళనతో వివాహిత ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ పట్టణం లోని ఫతేనగర్‌లో మృతురాలు శోభ అతని భర్త శ్రీకాంత్‌తో కలిసి నివసి స్తుంది. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో శోభ ఫ్యాన్‌కు ఉరి వేసు కొని ఆత్మహత్య చేసుకుంది. తన మొదటి భర్త చనిపోవడంతో ఘనపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. గత కొన్ని రోజులుగా మానసిక ఆందోళనకు లోనై ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి తల్లి స్వరూప ఫిర్యాదు మేరకు మెదక్ పట్టణ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



గోప్యాతండాలో రోడ్డు పనులు ప్రారంబిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

## గోప్యాతండా రహదారి పనులు ప్రారంభం

**చిన్నశంకరంపేట, జూలై 9, పభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం ఎస్.కొండాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గోప్యాతండా రహదారి నిర్మాణానికి 6.5 లక్షలు మంజూరయ్యాయని, బిఆర్ఎస్ పార్టీ మండలా ధ్యక్షుడు రాజు ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు నిర్మాణ పనుల ను ఆయన సర్పంచి శశిరేఖగౌడ్‌తో కలిసి ప్రారంభించారు. నిధులు మం జూరు చేసిన మంత్రులు హరీష్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచి శేఖర్, నాయకులు రాంరెడ్డి, రమేష్, శేఖర్, సిద్దిరాములు, భాను తదితరులు పాల్గొన్నారు.

## చందంపేటలో సిసి రోడ్డు పనులు ప్రారంభం



సిసి రోడ్డు పనులను ప్రారంభిస్తున్న సర్పంచి శ్రీలత

**చిన్నశంకరంపేట, జూలై 9, పభాతవార్త:** మండల పరిధిలోని చందం పేట గ్రామంలో ఆదివారం సీసీ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచి శ్రీలత ప్రారంభించారు. ఎంఎస్ఎన్ పరిశ్రమ వారు సీసీ రహదారి నిర్మాణానికి 30 లక్షల నిధులను మంజూరు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. చందంపేట గ్రామాభివృద్ధికి ఎంఎస్ఎన్ పరిశ్రమ వారు నిధులు అందించడంపై గ్రామ స్తులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఎస్ఎన్ ప్రతినిధులు సంపత్‌రెడ్డి, తిరుపతి,నరహరి, ఉప సర్పంచి సత్యానారాయణ గౌడ్, ఎంపీటీసీ శివకుమార్, వార్డు సభ్యులు నాయిని ప్రవీణ్ కుమార్, నరేష్, లక్ష్మీబాయి, పద్మ, గణేష్, భూమాగౌడ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడిన తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం

**మెదక్, జూలై 9, ప్రభాతవార్త:** తునికి శ్రీనల్ల పోచమ్మ ఆలయం ఆదివా రం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ప్రభుత్వ సెలవు దినం, ఆషాఢ మాసం అయినందున అమ్మవారి ఆలయాన్ని ఉదయం నుండి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చారు. ఈఓ మోహన్‌రెడ్డి, చైర్మన్ తాళ్ల గోపాల్‌రెడ్డి, అర్చ కులు అమ్మవారిని అలంకరించి, కుంకుమార్చన చేసిన తర్వాత భక్తులకు దర్శనం కల్పించారు. భక్తులు ఒడి బియ్యం పోసి, ప్రత్యేక పూజలు నిర్వ హించి మొక్కులను తీర్చుకున్నారు. శివసత్తుల విన్యాసాలు, డప్పు చప్పుళ్ల తో బోనాలను భక్తులు ఆలయం చుట్టూ ఊరేగించి అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి, జంతుబలి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమం లో ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్‌రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమ్మెకు యువసేన మద్దతు



పంచాయతీ కార్మికులకు పండ్ల పంపిణీ చేస్తున్న నవీన్‌కుమార్

**మెదక్, జూలై 9, ప్రభాతవార్త:** కరోనా కష్ట కాలంలో పని చేసిన పంచాయతీ కర్షకులకు ప్రభుత్వం వెంటనే కనీస వేతనం రూ. 19 వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కొడిపల్లి యువ సేవ అధ్యక్షుడు పోల నవీన్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా నాల్గవ రోజు సమ్మెలో పాల్గొన్న పంచాయతీ కార్మికులకు యువ సేన అధ్యక్షుడు పోల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో యువ సేన సభ్యులు సమ్మెకు మద్దతు తెలిపి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పోల నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎలాంటి అనుభవం లేకున్న పంచాయతీ ట్రాక్టర్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందినవారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెలించాలని ఆయన కోరారు. జివో నం. 51 ప్రవేశపెట్టి పంచాయతీ కార్మికులను మల్టీపర్పస్ విధానం ద్వారా అన్ని రకాల పనులు చేయించే విధానాన్ని వెంటనే ప్రభుత్వం తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు భుజిరంపేట యేల్లం, ఆయా గ్రామాలకు చెందిన కారోబార్లు, పంచాయతీ కార్మికులు, యువ సేన నాయకులు సందీప్, గుడ్డంల రాజు, మురళి, యూసుఫ , మహేష్, మల్లికార్జున్, రమేష్, రాజశేఖర్, నవీన్ కుమార్, గిరి, దశరథ్‌గౌడు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకేతకి ఆలయంలో బిఆర్ఎస్ పూజలు

**ఝరాసంగం, జూలై 9, ప్రభాతవార్త:** జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర్‌స్వామి ఆలయంలో బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ నీల వెంకటేవం, సర్పంచ్ జగదీశ్వర్, మాజీ అధ్యక్షులు బి సంగమేశ్వర్, నర్సింలు, కేధార్ చైతాయి, పాలక మండలి బాధ్యులు మల్లికార్జున్‌పాటిల్, విఠల్‌రెడ్డి, సిద్దన్న పాటిల్, నాగన్న, నగేష్ సజ్జన్ సంగమేశ్వర్, బస్వరాజ్ పాటిల్, లక్ష్మయ్య, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## పంచాయితీ భవన నిర్మాణానికి శ్రీకారం

**నాగల్‌గిద్ద, జూలై 9, ప్రభాతవార్త:** మండలంలోని ఎడ్లరేగడి తండాలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి తనయుడు, బిఆర్ఎస్ నాయకులు మహారెడ్డి రోషన్‌రెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆదివారం పనులకు శ్రీకారం చుట్టారు. బిఆర్ఎస్ ప్రభుత్వం, నారాయణఖేడ్ శాసన సభ్యులు చేపడుతున్న అభివృద్ధి పనులపై రోషన్ రెడ్డి వివరించారు.

**మహారాజ్‌ను పరామర్శించిన రోషన్‌రెడ్డి...**

ఎడ్లరేగడి తండాలోని జ్వాల ముఖి అమ్మవారి ఆలయ పీఠాధిపతి మంగళ్ చంద్ మహారాజ్ గత కొంత కాలంగా అనారోగ్యంతో అవస్థలు పడి ఆసుపత్రిలో చికిత్సలు అందుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. విష యం తెలుసుకున్న ఎమ్మెల్యే తనయుడు మహారెడ్డి రోషన్‌రెడ్డి నాయకులు, ప్రజాప్రతినిధులతో చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగితెలుసుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి అధ్యక్షులు సంగీత వెంకట్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు కోట లలిత ఆంజనేయులు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గంగా రాం, ఎంపిటిసిసభ్యులు, సర్పంచ్, బిఆర్ఎస్ నాయకులు శ్రీకాంత్, అంబాజి, బలరాం, మనోహర్, మాజీ సర్పంచ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ భవన నిర్మాణానికి శ్రీకారం చుడుతున్న దృశ్యం